

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం | 27 ఆగస్టు 2025 | పేజీలు 8


# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



8 లో...

డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2 వేలకుపైగా వినాయకుని మట్టి ప్రతిమలు

నగరవాసులకు ఉచితంగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



# సూపర్ సిక్స్.. సూపర్ సెక్సెస్

ఆర్థిక లోటులోనూ పథకాలు అమలు

ఉచిత బస్సు ప్రయాణం మహిళల్లో ఆనందం

స్త్రీశక్తి కృతజ్ఞత సభలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ఆర్థిక లోటులో కూడా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్త్రీ శక్తి గ్రాండ్ సక్సెస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకి తరలివచ్చిన మహిళామణులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక చౌటపాలెం రోడ్‌లోని ఆర్అండ్‌బి బంగ్లాలో స్త్రీశక్తి పథకం గ్రాండ్ సక్సెస్ సభకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి ప్రజలకు గొట్టిపాటి కుటుంబంపై ఉన్న నమ్మకంతో నాకు లక్ష ఓట్లు వేసి నన్ను గెలిపించేందుకు కృషి చేశారని, అది నేను మర్చిపోను అన్నారు. వైసిపి కుట్రలు మిగతా 6లో

# ఎరువులు కొరత లేకుండా చర్యలు

అందుబాటులో అవసరమైన ఎరువులు - పొగాకు కొనుగోలు కేంద్రం పరిశీలన

యాజిలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తనిఖీ

సేంద్రియ వ్యవసాయం సాగు చేయాలి: కలెక్టర్ జె.వెంకటమురళి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం, యాజలి, దుండివారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. రైతులకు అవసరమైనంత ఎరువులు అందు బాటులో ఉన్నాయని చెప్పారు. కర్లపాలెం మండలం మన గ్రోమర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. దుకాణం లోకి వెళ్లి ఇప్పటివరకు వచ్చిన ఎరువులు, విక్రయాలపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలు, విక్రయాలు జరిగిన బిల్లులను ఆయన నిశితంగా పరిశీలించారు. యూరియా, డిఏపి కావాలని రైతుల నుంచి డిమాండ్ ఉందని చెప్పడంతో మిగతా 6లో

# ఉద్యమాలు ఉధృతం చేస్తాం

సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేయాల్సిందే

రాష్ట్ర మహాసభల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



6 లో...

# వైసిపి నాయకుడి బరి తెగింపు

ప్రభుత్వ స్థలంలో వేసిన షెడ్డును తొలగింపజేసిన అధికారులు



8 లో...




# రహదారి సమస్యలన్నీ పరిష్కరిస్తాం: ఇన్‌ఛార్జి జెసి



అద్దంకి, మేజర్‌న్యూస్: బెంగళూరు– కడప– విజయవాడ (బీకేవీ) ఎక్స్‌ప్రెస్ గ్రీన్‌ఫీల్డ్ నిర్మాణంలో చోటు చేసుకున్న సమస్యలన్నీ పదిరోజుల్లోనే పరిష్కరిస్తామని,పనులు అడ్డుకో వద్దని జిల్లా ఇన్చార్జి జేసీ గంగాధర్ గౌడ్ అన్నారు. మండలంలోని కుంకుపాడు, కొటిక లపూడి, వేలమూరిపాడు, రాజీవ్ కాలనీ వద్ద అర్థాంతరంగా నిలిచిన పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. పనులు నిలిపివేసిన ఆయా గ్రామాల రైతులతో మాట్లాడారు. రహదారి నిర్మాణం ప్రారంభమైన దగ్గర నుంచి ఇక్కడి వరకు ఎక్కడా పనులు నిలుపుదల చేసిన ఉదంతాలు లేవన్నారు. అద్దంకి సమీపంలోనే దేవాదాయశాఖ భూములంటూ కొన్ని, దస్త్రాల్లో పేర్లు నమోదు కాలేదంటూ మరికొన్ని చోట్ల పనులు నిలుపుదల చేసినట్లు చెప్పారు. వేలమూరిపాడు సమీపంలోని 'ధర్మకుంట' పేరుతో భూమికి సంబంధించి పరిహారం సొమ్మును న్యాయస్థానంలో డిపాజిట్ చేస్తామన్నారు. ఆ సొమ్మును దేవాదాయ శాఖ, రైతులు తమదంటూ నిరూపించుకుని పొందవచ్చన్నారు. దస్త్రాల్లో నమోదు కాని భూమికి మాత్రం రెండు నెలల్లోనే పరిష్కరించి పరిహారం అందిస్తామన్నారు. ఎక్కడా పనులు అడ్డుకోవద్దని రైతులకు సూచించారు. అద్దంకి మండలంలో మొత్తం 25 వివాదాస్పద ప్రదేశాలను పరిశీలించిన ట్లు చెప్పారు. వారి వెంట తహసీల్దార్ శ్రీచరణ్, మేగా కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలు పంపిణీ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా చెరుకుపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎస్ఐ అనిల్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసన్, మండల విద్యాశాఖ అధికారి టి నవీన్ కుమార్ లు పాల్గొని భక్తులకు వినాయక ప్రతిమలను అందజేశారు.ప్రెస్ క్లబ్ తరఫున మంచి కార్యక్రమాలు చేస్తున్న సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, తలాడి శేషయ్య, అశోక్, నాగరాజు, కిషోర్, నాగరాజు, రామకృష్ణ, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి అనగాని ఆధ్వర్యంలో ...

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావర ణాన్ని కాపాడదాం.. కాలుష్యాన్ని నిర్మూలిద్దాం అనే నినాదంతో నీటిలో వెంటనే కలిసిపోయే స్వచ్ఛమైన మట్టితో మొక్కలు నాటుకునేలా ఓ విత్తనంతో తయారుచేసిన అంకుర గణపతి ప్రతిమలను వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో, అనగాని శివప్రసాద్ సారధ్యంలో మంగళవారం స్థానిక టిడిపి నాయకులు దివి రాంబాబు షాపు వద్ద ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ కే మూర్తి, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు సొంటి సుబ్బయ్య, విసం శెట్టి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, సనక శ్రీనివాసరావు, మత్తి శీను, పి శ్రీనివాస్ రెడ్డి,పూష డపు రామకృష్ణ, వీరంకి వెంకట శివ, లచ్చి రామారావు, సొంటి కోటయ్య, రావూరి అప్పయ్య, మత్రి పవన్, నూకల సాయి తదితరులు పాల్గొన్నారు.



## పూజా పత్రాల ప్రదర్శన

నగరం, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో పూజా పత్రాల ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ వృక్ష శాస్త్రంలో వినాయకుని పూజకు వినియోగించే పత్రాల్లో ఎన్నో ఔషధ గుణాలున్నాయని, దత్వారా మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి. వెంకటనారాయణ, వి. సుబ్రహ్మణ్యం, సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**– ఆదిమూలపు సురేష్**



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గం లోని ఆరు మండలాల ప్రజలకు అధికారులకు వైఎస్ఆర్‌సీపీ నాయకులకు కార్యకర్తలకు నేడు వినాయక చవితి పం డుగ జరుపుకుంటున్న ప్రతిఒక్కరికీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో ఉండాలని కోరుకుంటూ కొండేపి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ మా జీ ముఖ్యమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం తెలియజేశారు.

## పురుగును నివారించడానికి యూరియా తక్కువగా వాడాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పొలాలలో ముదురు నారు వేసే రైతులు నారుపైన కొనలు తుంచి నాట్లువేస్తే కాండం తొలుచు పురుగును నివారించడంతోపాటు ఆశించిన దిగు బడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు రైతులకు సూచించారు. పొలం పిలు స్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిజాంపట్నంలో పొలాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా నిజాంపట్నం, ఆముదా లపల్లి, బావాజీపాలెం లో వరి పైరు 30 నుండి 35 రోజుల దశలో ఉందని ఈ దశలో ఆకు చుట్టు పురుగు ఆశించిందని ఈ పురుగు ఆకును చుట్టి లోపల పత్ర హరితాన్ని గోకి తినుట వలన ఆకులు తెల్లగా పాలిపోయినట్లుగా ఏర్పడి దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు యూరియాను తక్కువగా వాడాలని లీటర్ నీటికి ఎసిపెట్ 1,5 గ్రాములు లేక క్లోర్ ఫైరి పాస్ 2 మిల్లీ లీటర్లు లేదా కేర్టప్ హైడ్రోక్లోరేడ్ 2 గ్రాములు లీటర్ నీటిలో పిచికారి చెయ్యాలి అని సూచించారు. ఈ మేరకు యూరియా అన్ని రైతు సేవ కేంద్రాలలో రైతులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ గంగాధర్, రైతులు పాల్గొన్నారు.



## అంకుర గణపతి ప్రతిమలు పంపిణీ

నగరం, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ నినాదంతో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి కాలుష్య కారకాలకు దూరంగా ఉండేందుకు నీటిలో కరిగిపోయే అం కుర గణపతి ప్రతిమలను గృహిణులకు పంపిణీ చేశారు. మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నగరంలో కాలుష్య రహిత స్వచ్ఛమైన మట్టి, మొక్కలు నాటుకునే విధంగా విత్తనంతో తయారు చేసిన అంకుర గణపతి ప్రతిమలు ఉపయోగపడతాయ న్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు నర్రా వెంకట కృష్ణప్రసాద్, నన్నా జయరావు, లుక్కా గుదారంకయ్య, వైవీఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు



రేపల్లె మేజర్ న్యూస్:వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాలు శాంతి యుతంగా సాంప్రదాయబద్ధంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.మల్లికార్జున రావు సూచనలు చేశారు.మంగళవారం స్థానిక తాలూకా ఆవరణలో విగ్రహాల ఏర్పాటు దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ఎవరూ గొడవలు లేదా అల్లర్లకు పాల్పడరాదని, పరస్పర గౌరవం చూపుతూ పండుగ వాతావరణాన్ని కొనసాగిం చాలని కోరారు. యువత తాత్కాలిక ఆనందాల కోసం భవిష్యత్తు పాడు చేసుకోకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రత్యేకంగా సూచించారు. నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ప్రతి ఒక్కరూ సాంప్రదాయబద్ధంగా తీన్మార్, కోలా టాలు వంటి సాంప్రదాయ కళలతో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ అనుమతులు తీసుకోవాలని, విగ్రహాల వద్ద 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో దేవుని కార్యక్రమాలను భక్తిశ్ర ద్ధలతో నిర్వహించాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.







## మండల ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలందరూ వినాయకచవితిని పురస్కరించుకుని మహాగణపతి ఉత్స వాలను ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని కోరుకు ంటూ మండల ప్రజలకు నాయకులకు అధికారులకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు యన్.సి.మాలకొండయ్య ఒకప్రకటనలో తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రజలు పాడిపంటలు కలిగి సుఖసంతోషాలతో ప్రశాంతంగా ఉండి వినాయకచవితి ఉత్సవాలను విజయవంతంగా జరుపుకోవాలని అదేవిధంగా వినాయక మండపాలవద్ద ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ మండల ప్రజలకు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులకు అధికారులకు ప్రతిఒక్కరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య అన్నారు.

## మండలంలో బర్లీ సాగు చేయవద్దు





అద్దంకి, మేజర్‌న్యూస్: మండలం లో బర్లీ పొగాకు సాగు చేయవద్దని మండల వ్యవసాయా ధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. వెంకటాపురం మరియు విప్పర్ల వారిపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగం గా ఆయన మాట్లాడు తూ పొగాకు సాగు ప్రభుత్వం ఈ పంట కాలా నికి నిషేధించింది అని తెలిపారు మినుము పం టను పరిశీలించి రసం పీల్చు పురుగుల నివారణ కొరకు ఇమిడా క్లోప్రిడ్ మందును 1 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక లక్ష్మీ, సర్పంచ్‌లు అంజిరె డ్డి,బోనిగల శాంతమ్మ, వ్యవసాయ విస్తరణ అధి కారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోట, ఆత్మకూరు రైతు సేవా కేంద్రాల్లో మండల వ్యవసాయధికారి డి.విజయ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. వ్యవసాయధికారి మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ–పంట నమోదు చేసుకోవాలని, ఇన్సూరెన్స్‌ను రైతులు ఈనెల 30వ తేదీ లోపు కట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక, అజయ్, రైతులు పాల్గొన్నారు.

# ఆక్వా సమస్యలపై రైతు సంఘాల సమావేశం




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఆక్వా అసోసియేషన్ కార్యాలయం నందు ట్రంప్ సుంకాలు ఆక్వా రంగంపై ప్రభావం అనే అంశంపై ఆక్వా రైతు సంఘం ఏపీ రైతు సంఘం కౌలు రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆక్వా అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్ల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ సుంకాలు విధించడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. ఆక్వా రంగాన్ని వ్యవసాయ రంగంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని గతంలోనే డిమాండ్ చేసినట్లు చెప్పారు. అమెరికా మన దేశం ఎగుమతులపై భారీ సుంకాలు విధించడం వల్ల వ్యవసాయం, అను బంధ రంగాలపై తీవ్ర ప్రభావం నెలకొందన్నారు. మరోవైపు సుంకాలు అమలు ప్రారంభం కాకపోయినా రాష్ట్రంలో వ్యాపారులు అన్ని కౌంట్ రొయ్యల ధరలు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు చెప్పారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తేళ్ల రామయ్య, ఆమంచి స్వాములు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్ ధర తగ్గించాలని, రొయ్యల ధరలు నిర్దిష్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందని చెప్పారు. పల్లపోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశీయ మార్కెట్‌ను పెంచుకునే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వాలు మధ్యాహ్న భోజనం పథకం హాస్టల్స్ మిలిటరీ మెనూలలో రొయ్యలను చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు సూర్యనారాయణ ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జె.జయంతి బాబు, బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తలపల రామారావు, కౌలు రైతు సంఘం కార్యదర్శి పి.కొండయ్య, చీరాల డివిజన్ సిఐటియు నాయకులు నలతోటి బాబురావు, సిఐటియు మండల నాయకులు మచ్చ అయ్యప్పరెడ్డి, రొయ్యల రైతులు రాంబాబు, జరుగుల రమేష్, జగదీష్,ముంగర వెంకట రామయ్య, మోటుపల్లి శంకర్, మద్దినేని శ్రీనివాస రావు, ఆదియ, చీరాల ప్రాంతంలోని ఆక్వా రైతులు, వ్యాపారులు, ఫీడ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## పేస్ ఎన్ఆర్ స్కూలులో గణేష్ చతుర్థి సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పేస్ ఎన్ఆర్ పాఠశాలలో మంగళవారం ఘనంగా గణేష్ చతుర్థి సంబరాలు అంబరాన్నంటాయి. గణేశ జననం అనే నాటకం ద్వారా వినాయకుని పుట్టుక వెనక ఉన్నటువంటి రహస్యాన్ని కళ్ళకు కట్టినట్లుగా పిల్లలకు తెలియజేయడం జరిగింది. అలాగే వినాయకుని ప్రాముఖ్యతను గురించి పాఠశాల చైర్మన్ పడమటి నాగేశ్వరరావు పిల్లలను ఉద్దేశించి విఘ్నాల రాజు వినాయకుడని, ఏ పని ప్రారంభించాలన్న ముందుగా వినాయకుని పూజించాలని వినాయకుని పూజించి ప్రారంభిస్తే ఏ పని అయినా దిగ్విజయంగా ముగుస్తుందని అలాగే వినాయకుని పూజా విధానంలో 21 ఆకులను ఉపయోగించాలని వివరించారు తరువాత విద్యార్థినీ విద్యార్థులచే కొన్ని నృత్య ప్రదర్శనలు ప్రదర్శింపజేయడం జరిగింది చివరగా విద్యార్థినీ విద్యార్థులకు ప్రసాద వినియోగంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందు రోజే విద్యార్థినీ విద్యార్థులకు మట్టితో వినాయకుని విగ్రహాలు తయారు చేసే పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో ముందు నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

## దివ్యాంగుల జీవితాలతో రాజకీయం తగదు

### – ఒంగోలు అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బి.ఆర్.గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం దివ్యాంగులతో రాజకీయం చేస్తూ అనర్హత పేరుతో వారి పెన్షన్లను తొలగించడం దారుణం అని, కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులపై మానవత్వం లేకుండా పోయిందని, కనీసం కనికరం లేకుండా వారి పొట్ట కొట్టాలని చూడటం దారుణమని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారి జీవితాల్లో వెలుగుల నింపాల్సింది పోయి చీకటి నింపడం దుర్మార్గమని, అనర్హుల కింద అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించాలని చూడటం అన్యాయమని అన్నారు. రీ వెరిఫికేషన్ పేరిట అర్హులను సైతం అనర్హులుగా పరిగణించడం పద్ధతి కాదని, అర్హుల పేర్లు తొలగించి వారిని వేధించడం సరికాదని, నోటీసులు ఇచ్చిన 1.20 లక్షల మందిలో అర్హులే ఎక్కువ మంది ఉన్నారని, అనర్హులుగా గుర్తించిన జాబితాపై మళ్ళీ వెరిఫికేషన్ చేసి అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలకు సిద్ధమవుతామని గౌస్ హెచ్చరించారు.



## విజయమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజా ఉద్యమ నాయకుడు పిన్నిక శ్రీనివాసరావు సతీమణి విజయమ్మ చిత్రపటానికి సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పిన్నిక శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి తెల్ల మేకల గాంధీ, జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు చింతలపాలెం యలమందబాబు, నరేష్,పిడతలపూడి మాజీ ప్రెసిడెంట్ పుచ్చకాయల మాలకొండయ్య కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

## కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన గురుకుల విద్యార్థిని



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గురుకుల పాఠశాలలో చదివి, అనంతరం కొండపి గురుకుల కళాశాలలో విద్యనభ్యసించిన కొమ్ము సమీక్ష కాకినాడ రంగరాయ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు పొందింది. ఈ సందర్భంగా, చీమకుర్తికి చెందిన ప్రసిద్ధ వైద్యుడు డా.జవహర్ గారు ఆమె ప్రతిభను అభినందిస్తూ, సీటు అలాట్మెంట్ లేఖ డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఆర్థిక సహాయం రూపంలో రూ.10,600 అందజేశారు. విద్యార్థినికి ఆశీస్సులు అందిస్తూ, భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య పాల్గొన్నారు.

## కొలువుతీరునున్న 'బొజ్జ గణపయ్యలు'

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ మరియు గ్రామాలలో కొలువుతీరునున్న బొజ్జ గణపయ్యలకు, భారీ సెట్టింగ్‌లతో కనువిందు చేసే మండపాలు, దైవత్వం నిండిన వినాయక చవితి అంటేనే అదో సంబరం, భక్తిశ్రద్ధలతో సాగే నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వినాయక విగ్రహాల తరలింపు, పూజ సామాగ్రి కొనుగోళ్లకు ఒకరోజు ముందే పండుగ సందడి నెలకొంది.

## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి



చీరాల, మేజర్‌న్యూస్: మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఉండాలని ఆర్డీవో చంద్ర శేఖర్ నాయుడు అన్నారు. చీరాలలో ఉచితంగా వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. స్థానిక కొట్ల బజారు చెందిన ఓగేటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో సిద్ధునాథ్, విశ్వనాథ్, యశ్వంత్ సౌజన్యంతో వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను వ్రత కల్పం పుస్తకాలను ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. 2015 నుంచి కాలుష్యాన్ని నియంత్రణలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఏడాది మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న యువతను ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ప్రశంశించారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సహరిచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గోపీకృష్ణ, సిఐ సుబ్బారావు, డిఐ ముసలయ్య, మంచికంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మట్టి గణపతుల పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితిని పురస్కరించుకుని ప్రతిఒక్కరు మట్టిగణపతులను పూజించాలని మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి,అంగన్వాడీ టీచర్ షేక్ షహనాజ్ అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో మట్టిగణపతులు తయారుచేసి విద్యార్థులకి గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం మంచిదని అంతేకాకుండా మట్టిగణపతుల వలన కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగలమని ఖర్చు కూడా ఆదా అవుతుందని ప్రతిఒక్కరు మట్టిగణపతులు పూజించాలని అన్నారు. మట్టి గణపతులను అందంగా తయారు చేసి విద్యార్థులకు గ్రామస్థులకు అందించినందుకు పలువురు ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతి, షేక్ షహనాజ్, ఆలేఖ్య, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

### – ముత్యాల భారతి నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మండల ప్రజలకు అధికారులకు నాయకులకు అదేవిధంగా అయ్యాలూరివారిపల్లె పంచాయతీ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండలంలోని అయ్యా లూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యలూరివారిపల్లె గ్రామస్థుల లక్ష్మిగణపతి దేవస్థానం నందు గణేష్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ముత్యాల భారతినారాయణరెడ్డి అన్నారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న గునుపూడి కుటుంబ సభ్యులు



పొదిలి, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి, తనయుడు చేతన్, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు వెంకటేశ్వరస్వామిని ప్రార్థించారు.

# కుందేరు ఆధునీకరణకు ప్రత్యేక ప్రణాళిక



చీరాల, మేజర్‌న్యూస్: జిల్లాలో సహజసిద్ధంగా ఏర్పడి చీరాల, వేటపాలెం ప్రాంతాల అనుసంధానంగా ప్రవహిస్తున్న కుందేరు వాగు ఆధునీకరణ పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య తెలిపారు. చీరాల పట్టణంలోని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో కుందేరు ఆధునికీకరణ, వాస్తవ భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుందేరు వాస్తవ స్థితిగతులపై అధికారులతో ఎమ్మెల్యే కొండయ్య సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలోనే కుందేరు భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయాలనీ అధికారులను అయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ సహజసిద్ధంగా ఏర్పడిన కుందేరు కాలువ ఒక్కనొక సమయంలో నియెజకవర్గ ప్రజలతో పాటుగా జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయెగకరంగా వుండేదన్నారు .కాలక్రమేపి అనేక ప్రాంతాలలో కుందేరు ను అసంబద్ధంగా పూడ్చివేయడం, ఆక్రమణలు చేయడం ,వ్యర్ధాలు వేయడం వంటి అనేక కారణాల వల్లనా కుందేరు తన సహజసిద్ధమైన ఔనత్యాన్ని, ఉనికి కోల్పోయిందన్నారు. ముఖ్యంగా ఈపూరుపాలెం పాలెం స్ట్రయిట్ కట్, వేటపాలెం స్ట్రయిట్ కట్ కాలువల వద్ద కుందేరు వాగును పూర్తిగా మూసివేశారన్నారు. తద్వారా కుందేరులో నీటి ప్రవాహం లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి అపరిశుభ్రంగా మారిందన్నారు. ఈ క్రమంలో కుందేరు వాగు వాస్తవ పరిస్థితులు, నేటి భౌగోళిక హద్దులు, ఆక్రమణలు, ఆధునికీకరణకు చేపట్టాల్సిన అంశాలతో ఓనివేదిక సిద్ధం చేయాలనీ ఆదేశించామన్నారు. తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుందేరును అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని విధాలా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసిల్దార్ గోపికృష్ణ, కమిషనర్ అబ్దుల్ రషీద్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికి మంత్రి అనగాని వినాయకచవితి శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: పర్యావరణహితమైన మట్టి గణపతులను మొక్కలను నాటేలా విత్తనంతో కూడిన అంకుర గణపతులను పూజించాలని కోరుకుంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. తొలి పూజలు అందుకునే ఆదిదేవుడు, సకల గణాలకు అధిపతి అయిన ఆ విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ఏ విఘ్నాలు లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమ, అభివృద్ధిపథంలో పయనించాలని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా కూటమి ప్రభుత్వంపై ఆ గణనాథుడి ఆశీస్సులు ఉండాలని,చేపట్టే ప్రతి కార్యం దిగ్విజయవంతం కావాలని , ప్రజలందరికీ క్షేమ,స్థైర్య, విజయ, అభయ, అష్టైశ్వార్యాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ గణేష్ నవరాత్రులను ప్రజలందరూ మత సామరస్యాన్ని చాటేలా, భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పర్యావరణానికి హానీ చేసే రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి గణపతులను మొక్కలను నాటేలా విత్తనంతో కూడిన అంకుర గణపతులను పూజించాలని రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.



## మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం: విన్నకోట

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణ శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయం దగ్గర ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ప్రారంభించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భక్తులు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని తద్వారా పర్యావరణ పరిరక్షించుకోవడానికి ఎంతగానో దోహద పడుతుందని మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను పూజించడం మన సంప్రదాయం, దానిని మనం తూచా తప్పకుండా ఆచరించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని తెలిపారు. ముందుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఫౌండేషన్ సభ్యులు గొర్ల ఆంజనేయులు, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, కారుమూరి ఆంజినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలి: మంత్రి కొలుసు పార్థసారథి

సూర్య ప్రతినిధి బాపట్ల: వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగ ను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని కోరారు.

## పార్టీలో ఎంతో కష్టపడితేనే ఎమ్మెల్యేగా అవకాశం వచ్చింది



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పార్టీలో ఎంతో నిబద్ధతగా ఎన్నో ఏళ్లు కష్టపడిన ఫలితమే అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే టిక్కెట్ అవకాశం కల్పిస్తే నేడు ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవ చేస్తున్నానని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకులు, కార్యకర్తలకు పార్టీ వారిని ప్రత్యేక గుర్తించి వారికి సందర్భానుసారంగా రాజకీయ పదవులను ఇచ్చి వారిని గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చీరాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్యే అధ్యక్షతన ఘనంగా జరిగింది. పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ, కమిటీల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై నేతలతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ పార్టీ కోసం క్రమశిక్షణతో అంకితభావంతో శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందనే విషయాన్ని స్పష్టం చేశారు. ఎటువంటి త్యాగం చేసినా గుర్తింపు దక్కదనే అనుమానాలు లేకుండా కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తులో పార్టీ పదవులు, రాజకీయ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ కమిటీ, పార్లమెంట్ కమిటీ, మండల గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీల ఎంపికలో స్థానిక స్థాయిలోని నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కరించే విధంగా ప్రతి నాయకుడు వ్యవహరించాలని సూచించారు. పార్టీ కోసం శ్రమించే వారికి ప్రత్యేక గుర్తింపు తప్పక ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, మహిళా కార్యకర్తలు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపం.. మదర్ థేరిస్సా: ఎమ్మెల్యే మద్దులూరి



చీరాల, మేజర్‌న్యూస్: మదర్ తెరిసా 115వ జయంతి సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మార్కెట్ సెంటర్‌లోని మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదర్ తెరిసా తన జీవితమంతా పేదల, అనారోగ్యంతో బాధపడుతున్నవారి సేవకే అంకితం చేశారని చెప్పారు. ఆమె స్థాపించిన మిషనరీస్ ఆఫ్ చారిటీ ద్వారా వేలాది నిరుపేదలకు ఆదరణ లభించిందన్నారు. సేవా తత్వానికి గుర్తింపుగా నోబెల్ శాంతి బహుమతితో పాటు భారతరత్న కూడా అందుకున్న గొప్ప మానవతా మూర్తి దేరిస్సా అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉసురుపాటి సురేష్, పిక్కి నారాయణ, సయ్యద్ బాబు, మామిడాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాలోనే తెలుగు లిపి పుట్టింది: చక్రపాణి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు లిపి బాపట్ల జిల్లాలోనే పురుడు పోసుకోవడం విశేషమని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ పూర్వ డైరెక్టర్ జనరల్ దిట్టకవి చక్రపాణి అన్నారు. తెలుగు సాహిత్యంలో తొలి కిరణాలు బాపట్ల నుంచే ప్రసరించాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాలను మంగళవారం ఆయన విడుదల చేశారు. తెలుగు పద్యం కూడా బాపట్ల గడ్డ మీదే పుట్టిందని ఆయన తెలిపారు. తెలుగు పద్య మహా సౌధాన్ని బాపట్ల జిల్లా వాసులే మోసారని ఆయన వివరించారు. తెలుగుజాతి అస్తిత్వానికి బాపట్లే పునాది వేసిందని ఆయన తెలిపారు. ఎస్ ఎం జి జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, చిత్రకారుడు జీవి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సతీష్, వీ ఆర్ వో సంస్థ అధినేత వేలాంగాణి అధ్యాపకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విఘ్నాలకు సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకుడు భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించినందున ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకొంటారని. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి విఘ్నాలు, తొలగి, ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరిగినియోజకవర్గ ప్రజలు మనకు ఆనందమయ జీవితం గడపాలని ఆకాంక్షస్తూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని నవరాత్రులు నియోజకవర్గ ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి, ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ మీకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.



## వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో సాగులో ఉన్న పంటలకు అవసరమైన ఎరువులు, ముఖ్యంగా యూరియా రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై సమగ్రంగా విచారణ చేశారు. రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద తగినంత యూరియా స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడా కూడా యూరియా కొరత ఏర్పడకుండా, రైతులకు అవసరమైన మేరకు ఎరువులను వెంటనే అందజేయాలని, కేటాయించిన యూరియా పూర్తిగా స్థానిక రైతులకే అందేలా చూడాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు కొనసాగించాల్సిందిగా ఎమ్మెల్యే, వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు: ఎస్పీ తుషార్ డూడి



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 27వ తేది బుధవారం జరగబోయే వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహల మధ్య, మత సామరస్యాన్ని పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ వినాయక చతుర్థి ప్రతి ఒక్కరి జీవితాల్లో సకల శుభాలు కలిగించాలని, ఎటువంటి విఘాతం లేకుండా ప్రజల తలపెట్టిన కార్యాలు సాఫల్యం పొందాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు, ఆదేశాలను పాటించాలని సూచించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
27 ఆగస్టు 2025


# షా ఎంటర్ప్రైజెస్ దుకాణంపై 6ఏ కేసు నమోదు

## 4.86 మెట్రిక్ టన్నుల యూరియా సీజ్ - జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ



కొత్తపట్నం, మేజర్న్యూస్: మండల కేంద్రమైన కొత్తపట్నం మండు శివాలయం వీధిలో గల షా ఎంటర్ప్రైజెస్ ఎరువుల దుకాణం పై దాడి చేసి అక్రమ నిల్వలు అధిక ధరలకు అమ్ముతున్నట్లు పరిశీలించి 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. మంగళవారం ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ నిర్వహించడంజరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావులు సంయుక్తంగా తనిఖీ చేశారు. కొత్తపట్నంలో గల షా ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు రైతులకు యూరియా ఇతర ఎరువులు అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని అందు నిమిత్తం ఈ ఎరువుల దుకాణంపై ఆకస్మిక తనిఖీ నిర్వహించామన్నారు. ఈ ఎరువుల దుకాణంపై 6 ఏ కేసు నమోదు చేసి అధికంగా ఉన్న 4.86మెట్రిక్ టన్నుల యూరియాను సీజ్ చేయడం జరిగింది అన్నారు. దీని విలువ 28782 రూపాయలు ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం యూరియా బస్తా ధర 266 రూపాయలు ఉండగా షా ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు 300 రూపాయలకు రైతులకు అమ్మినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అనంతరం రాజుపాలెంలో గల బాలాజీ ఎరువుల దుకాణం తనిఖీ చేసి నిల్వలు సక్రమంగా ఉన్నట్లు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు దాడులు చేసి తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు అమ్ముతున్న షాపులను సీజ్ చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్, మండల వ్యవసాయ అధికారి కిషోర్బాబు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను కలసిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని మంగళవారం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో కలిసి పలు అంశాలపై మాట్లాడారు. జిల్లాలోని పలు సమస్యలు, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని సూచించారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా దర్శి నియోజకవర్గ ప్రజలకు వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. శాంతి సౌభాగ్య తత్వం వెల్లువిరిసేలా ఆధ్యాత్మికత సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలందరూ ఐక్యమత్యం ఆనందంతో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం కూటమి 15 నెలల పాలనలో అభివృద్ధి దిశగా పయనిస్తూ ప్రతి రైతు, ప్రతికూలి, ప్రతి కుటుంబం అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజలందరూ సంతోషంగా మన కూటమి పాలనలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకునే విధంగా నిబంధనలు పేరుతో ఇబ్బంది పెట్టకుండా సులభతరంగా ఆన్లైన్లో పందిళ్లకు అనుమతులు ఉచిత విద్యుత్ వసతి కల్పించడం జరిగింది. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం విజయానికి దారికొల్పే దేవుడు ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా సుఖశాంతులతో ఆనందంగా పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమర్జనాన్ని పర్యావరణ రహితంగా జరుపుకోవాలని భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణ అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె వివరించారు. ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి ధైర్యం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

## ప్లాస్టిక్తో పర్యావరణానికి చేటు

### మట్టి వినాయకులను పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదగా మహిళలకు మట్టి వినాయక బొమ్మలను అందజేశారు. పర్యావరణహితంగా గణేష్ చతుర్థి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని మహిళలం దరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మట్టి విగ్రహాల వల్ల పర్యావరణం కాలుష్యం అవకుండా ప్రకృతి పరిరక్షించవచ్చని తద్వారా భక్తి కూడా మనకు మోక్షం లభిస్తుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు.

## భక్తిగీతాల మాలిక ఆడియో సిడి ఆవిష్కరణ




ఒంగోలు, మేజర్న్యూస్: శ్రీమణికంఠ భజన బృందం పులి పోలురాజు గురుస్వామి ఆధ్వర్యంలో రామలింగారెడ్డి గురుస్వామి పాడిన భక్తి గీతాల మాలిక ఆడియో సీడీని మంగమూరు రోడ్డులోని అయ్యప్పస్వామి క్షేత్రంలో రామలింగారెడ్డి గురుస్వామి కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. ఈసీడీలో విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర, శివపార్వతులు, అయ్యప్ప స్వామి మీద పాడిన 8 పాటలను భక్తులకు వినిపించారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూట్యూబ్లో రఘుకుల తిలక రామ అన్న పాటతో సంచలనం కలిగించిన కొండలుస్వామి పాల్గొని కలియుగంలో స్వామి నామస్మరణానికి మించిన సాధనం మరొకటి లేదన్నారు. ఈ సందర్భంగా పాడిన అయ్యప్ప స్వామి భక్తిగీతాలు అలరించాయి.

## మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్కు డ్రోన్ బహుకరణ



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్కు కోల భీమునిపాడు గ్రామానికి చెందిన పోలిరెడ్డి డ్రోన్ బహుకరించారు. మంగళవారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా పోలిరెడ్డి మార్కాపురం రూరల్ పోలీసులకు డ్రోన్ బహుకరించారు. అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామని అందుకు దాతలు ముందుకు వచ్చి సహకరిస్తూ ఉండడం పై ఎస్పీ దామోదర్ దాతను అభినందించారు. కార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రోత్సవాలు సంతోషంగా జరుపుకోవాలి: ఎమ్మెల్యే



ఒంగోలు, మేజర్న్యూస్:గణపతి విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం ఉత్సవాలను రాజకీయాలక తీతంగా జరపాలి శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించాలి ప్రగతి సారధిసీఎం చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి సంక్షేమం ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఆయన వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యా త్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి ప్రతీక అని గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు.సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలన్నారు. గణేష్ని ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ప్రతి వాడలో ప్రతి గడపలో ప్రతి వీధిలో పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రగతిసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రజలకు సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు. ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం అద్భుత రూపకల్పనలతో అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు.వినాయక చవితి వేడుకలను రాజకీయాలకతీతంగా భక్తి భావంతో ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.



## ఎరువుల దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం దాడులు

పొదిలి, మేజర్న్యూస్:పట్టణంలోని ఎరువుల దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఏం వి కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు ప్రైవేటు ఎరువుల షాపులలో తనిఖీ చేశారు .ఈ సందర్భంగా యూరియా అమ్మకాలు చేస్తున్నటువంటి డీలర్ షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 2.90 మెట్రిక్ టన్నులు పట్టుకున్నారు. అలాగే రూ 31,900 విలువ గల అమ్మకాల కు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడం వలన ఆ పత్రాలు అందజేయు వరకు ఆ స్టాక్ యొక్క అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎరువుల వ్యాపారులు అందరూ రైతుల అవసరాలను గుర్తుంచుకొని కృత్రిమ కొరత సృష్టించకుండా యూరియాను రైతులకు అవసరమైన మేర సకాలంలో ఎమ్మార్పీ రేటుకే అందజేయాలన్నారు. అలాగే రైతులకు తప్పక రసీదులు ఇవ్వాలని తెలిపారు. రైతులకు తెలియజేసే విధంగా ఆదుకాణాల వద్ద స్టాక్ రిజిస్టర్లు,స్టాక్ బోర్డులు విధిగా ఏర్పాటు చేయాలన్నారు. అలా చేయనటువంటి డీలర్లపై ఎరువులు చట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీల్లో ఏఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

# మట్టిని ప్రేమిద్దాం...గణపయ్యను పూజిద్దాం

### లిటిల్ స్టార్ హై స్కూల్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

### పర్యావరణ పరిరక్షణకు లిటిల్ స్టార్ హై స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయం

### మండల విద్యాశాఖ అధికారులు శివాజీ, నరసింహారావు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మట్టిని ప్రేమిద్దాం... గణపయ్యను పూజిద్దాం అనే నినాదంతో చీమకుర్తి పట్టణంలో లిటిల్ స్టార్ హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మారెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం 500 మట్టి వినాయక విగ్రహాలను చీమకుర్తి మండల విద్యాశాఖ అధికారులు 1-2., శివాజీ, నరసింహారావు చేతుల మీదుగా విద్యార్థులకు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు శివాజీ నరసింహారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా తీసుకొని లిటిల్ స్టార్ హై స్కూల్ యాజమాన్యం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడాని అభినందించారు. వినాయక చవితి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు, లిటిల్‌స్టార్ హైస్కూల్ యాజమాన్యానికి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్‌స్టార్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రజియా సుల్తానా, పాఠశాల ఇంచార్జ్ కె.సత్యనారాయణ., ఏవో చిరంజీవి, ఉపాధ్యాయులు మమత, శైలజ, సుజాత, విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడమే వివేకానంద విద్యాసంస్థల లక్ష్యం



పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నతమైన విద్యను అందించడమే శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఉన్నత లక్ష్యమని కళాశాల కరస్పాండెంట్ కె.వి రమణారెడ్డి, డైరెక్టర్ వై వెంకటేశ్వరరావులు అన్నారు. మంగళవారం స్థానిక వివేకానంద జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ముందుగా కళాశాల కరెస్పాండడెంట్ కేవీ రమణారెడ్డి,డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు,గౌరవ సలహాదారులు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలు శ్రీనివాసరెడ్డి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల బోనం శ్రీనివాసరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్,ఇంచార్జి మహేశ్,ఏ ఓ అశోక్ బండి అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించిన విద్యార్థులకు ఒక మెడల్,సర్టిఫికెట్ ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఉద్యమాలు ఉధృతం చేస్తాం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న కాలంలో పేదల పక్షాన మరిన్ని ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయ వంతమైన సందర్భంగా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో మంగళవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై 62 తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ 22 తీర్మానాలను రాష్ట్ర మహాసభల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదిం చడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఆయా సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని పేర్కొన్నారు. 32 మంది బలిదానంతో తెలుగు ప్రజల సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మహాసభలలో తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిం చడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో పేదల పక్షాన నిలిచి సిపిఐ ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు స్మార్ట్ మీటర్లపై పలు విమర్శలు చేశారని, దీనివల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని విమర్శలు చేశారన్నారు. జగన్ ప్రభుత్వం చేసుకున్న సోలార్ అగ్రిమెంట్ కారణంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్రంలోని పేదలపై రూ. ఒక లక్ష పదివేల కోట్లు భారం పడుతుందని పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర మహాసభలు రాష్ట్ర కౌన్సిల్ 101 మంది, పది మంది కాండేట్ సభ్యులు ఎన్నుకోవడం జరిగిందన్నారు. అలాగే 31 మంచి సభ్యులు ఇద్దరు ఆహ్వానితులతో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇక సెక్రటేరియట్, అసిస్టెంట్ సెక్రటరీ, సెక్రటరీలను పార్టీ జాతీయ మహాసభల అనంతరం విజయవాడలో కౌన్సిల్ ఏర్పాటు చేసి జాతీయ నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏపీ సైబర్నెట్లను ప్రైవేటు పదం చేయొద్దంటూ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఆపరేషన్ బుడమేరును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ఇవే కాకుండా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న 10 సమస్యలపై తీర్మానాలను రాష్ట్ర మహాసభలను ప్రవేశ పెట్టడం జరిగింది. వీటిని మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పాల్గొన్నారు.









# సూపర్ సిక్స్.. సూపర్ సెక్సెస్

**మొదటి పేజీ తరువాయి** కుతంత్రాలు కులాల మధ్య చిచ్చు పెట్టడం, ప్రలోభాలు పెట్టి ఘర్షణ వాతావరణం సృష్టించి రిగ్గింగులు చేసి స్వల్ప తేడాతో ఓడి గెలిచారని చెప్పారు. అయినా నేను ప్రజల్లో గెలిచాను, మన ప్రభుత్వం ఏర్పడిం దని, నాకు చేతనైనంత వరకు దర్శి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దర్శిలో ఆసుపత్రి ప్రారంభానికి ఆలోచన చేస్తున్నానని, త్వరలో రూపకల్పన చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఇప్పటికే నరసరావుపేటలోని మా ఆసుపత్రిలో దర్శి ప్రజలకు ఎలాంటి ఓపి లేకుండా ఉచితంగా వైద్య సేవలందిస్తున్నామని తెలిపారు. మరోసారి ఏడాది పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ రెండో తేదీ జాబ్‌మేళా జరుగుతుందని చెప్పారు. ఏడాది కూటమిపాలనలో దర్శి నియోజకవర్గంలో దాదాపు 150 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నామని వెల్లడించారు. వైసిపి సోషల్ మీడియా సైకోల ట్రాప్‌లో పడవద్దని, రాబోయే 25 ఏళ్లు కూటమి పరిపాలన ఉండే విధంగా ప్రతి మహిళ ఒక శక్తిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మేడం వెంకటేశ్వ రరెడ్డ్, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, సొసైటీ చైర్మెన్ లు, నీటి సంఘం డీసీలు, అధ్యక్షులు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కన్సిలర్లు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర మహిళ నాయకురాలు శోభారాణి, దర్శి ఆర్యవైశ్య మహిళ మండలి అధ్యక్షురాలు ఇందిరా, కౌన్సిలర్లు నారపుశెట్టి ధనలక్ష్మి, నక్క చంద్ర, పసుపులేటి శేషమ్మ, ఇత్తడి సునీత, మహిళ టిడిపి నేతలు నాగమణి, అనూష, విజయలక్ష్మి, సుజాత, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి, గౌతమీ, దర్శి విజయలక్ష్మి, తాళ్లూరు విజయలక్ష్మి, సంగు సునీత, నియోజకవర్గం లోని మహిళలు పాల్గొన్నారు.

# ఎరువులు కొరత లేకుండా చర్యలు





**మొదటి పేజీ తరువాయి** దుకాణానికి సంబంధించిన గోదామును పరిశీలించారు. కర్ల పాలెం మండలానికి విడుదలైన ఎరువులు, పురుగుమందులు, దుకాణంలో ఉన్న నిల్వలను పరిశీలించారు. 500 టన్నుల యూరియా అవసరం కాగా, 950 టన్నుల యూరియాను ప్రభుత్వం ఇచ్చిందని వెల్లడించారు.

**కొనుగోలు కేంద్రం పరిశీలన**

బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుల నుంచి కొనుగోలు చేస్తామని కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. తొలుత కర్లపాలెం నల్లమోతువారిపాలెంలోని ఎఫ్‌సిఐ గోదాములో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు నష్టం లేకుండా పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. యాజిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన స్వయంగా తిని విద్యార్థులతో మాట్లాడారు. ఆ పాఠశాలలో 252 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా మధ్యాహ్న భోజన సమయంలో అక్కడకు చేరుకుని పరిశీలిం చారు. ప్రతిరోజు ఇలానే భోజనం పెడుతున్నారా, రుచిగా ఉంటుందా, నాణ్యతతోనే తయారు చేస్తున్నారా అంటూ బాలికల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**రైతు ఉత్పత్తి సహకార సంఘం పరిశీలన**

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవ సాయం సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రసా యన ఎరువులు, పురుగుమందులు వాడకాన్ని తగ్గిం చాలని కోరారు. రైతు ఉత్పత్తి సహకార సంఘం ఎరువుల కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఆ సంఘం పరిధిలో సభ్యులుగా ఉన్న రైతుల సంఖ్య, కేటాయించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వివరాలపై ఆయన ఆరా తీశారు.

**స్వామిత్వ సర్వే సక్రమంగా చేయాలి**

స్వామిత్వ సర్వే పక్కాగా చేయాలని తెలిపారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో స్వామిత్వ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 211 గ్రామాలలో సర్వే జరుగుతుండగా సాంకేతిక యంత్రాల అవసరతను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సర్వే సిబ్బంది పనితీరు సరిగా లేదన్నారు. డ్రోన్ ద్వారా చేసిన సర్వే, మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేకు స్వల్ప తేడా ఉండడంపై ఆరా తీశారు.

**అంగన్వాడీ కేంద్రం పనితీరుపై అసహనం**

అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య బోధన జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచిం చారు. కర్లపాలెం మండలం కర్లపాలెం ఎంఎన్ రాజు పాలెంలోని కోడ్ నెంబర్-128 అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆరేళ్లలోపు చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ కార్యకర్త అడిగిన ప్రశ్నలకు చిన్నారులు సరిగా స్పందించక పోవడంతో అసహ నం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయాలని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్డీఓ పి గ్లోరియా, వ్యవసాయశాఖ ఏడి అన్నపూర్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, మహిళ శిశు సంక్షేమశాఖ పిడి రాధా మాధవి, ఉన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సైకిల్‌యాత్ర




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరులో విద్యా పరిరక్షణ జిల్లా సైకిల్ యాత్ర ప్రారంభ సభ జరుగుతుందని ఈ ప్రారంభ సభలో విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కొమ్మునూరి అరుణ్ డి.తేజ తెలియజేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులను చైతన్యవంతులను చేస్తూ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నాము. ఈయాత్ర జయప్రదం చేయాలని అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి, మార్కాపురం మెడికల్ కాలేజీ, గిద్దలూరు, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీ, మార్కాపురం, దర్శిలో డిగ్రీ కాలేజీల నిర్మాణం చేపట్టాలి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి. జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీకే రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలి. సంక్షేమ హాస్టల్స్‌కు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు 3000 పెంచాలి, వార్డెన్, సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలి, సొంతభవనాలు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలి కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి. మధ్యాహ్న భోజన పథకానికి మెస్ చార్జీలు పెంచాలి, ఒంగోలులో ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి డిమాండ్ చేస్తూ జరుగుతున్న సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సుభాష్, కుమార్ పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్లో గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారుల ప్రభంజనం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారుల ప్రభంజనం కనిగిరి లాన్ టెన్నిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కనిగిరి టెన్నిస్ కోర్ట్ నందు జరిగిన జిల్లా స్థాయి టెన్నిస్ పోటీలలో గిద్దలూరుకు చెందిన టెన్నిస్ క్రీడాకారులు 65 సంవత్సరంలపైన విభాగంలో కంచర్ల కోటయ్య గౌడ్ మరియు సోడా రామచంద్రారెడ్డి జంట మొదటి స్థానంలో, 55 సంవత్సరములపైన విభాగం నందు షేక్ టపావళి, గంజి చంద్రశేఖర్ జంట రెండవ స్థానంలో 45 సంవత్సరముల లోపు పురుషుల విభాగంలో డాక్టర్ సందీప్, ఉక్కటపు మహేష్ జంట మొదటి స్థానంలో విజయం సాధించారు ఈ విజయముల పట్ల ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాశానికి శారీరక ఆరోగ్యానికి దేహదారుడ్యానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. అదేవిధంగా స్థానిక టెన్నిస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గిద్దలూరు పట్టణానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు. రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి పి.త్రిమూత్తి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవులు టెన్నిస్ క్లబ్ కోశాధికారి షేక్ ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు శివప్రసాద్, టెన్నిస్ కోచ్ మురళీమోహన్ రెడ్డి, గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారులు విజేతలైన అందరిని అభినందించారు.



## మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం నందు వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు పోలకం చంద్రశేఖర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు 11 సంవత్సరాలుగా వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలుపుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పర్యావరణం కలుషితం అవుతుందని మట్టి గణపతే మహాగణపతి అనే నినాదంతో ప్రజలలో పర్యావరణ కాలుష్యం గురించి వివరిస్తూ, సుమారు 200 ప్రతిమలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏవి సురేష్ బాబు, కార్యదర్శి అక్క చంద్రశేఖర్ రెడ్డి, వ్యవస్థాపన అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, మాజీ అధ్యక్షులు బట్ట మోహన్ రావు, కారంచేటి శివరామకృష్ణ, పోలకం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ సమావేశ హాలు నందు మంగళ వారం జరిగిన మహిళ సమైక్య కార్యనిర్వహక సమావేశంకు జాలాది ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా భట్టిప్రోలు మండల రెవెన్యూ డిప్యూటీ తహసిల్దారు అనగాని శాంత లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ స్వమిత్వ-ఇళ్ల సర్వే, వ్యవసాయ భూములు రిసర్వే గురించి మాట్లాడుతూ భూములు గల ప్రతి ఒక్క రైతు సర్వేయర్లకు సహకరించాలని వారికి కలిగిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా సంబంధిత అధికారులకు ఇవ్వాలని రిసర్వేకు సహకరించాలని అన్నారు.సమావేశంలో సూపర్వైజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యా వాలంటీర్లను 220 మందిని గుర్తించాలని, వీరు ఒక్కొక్కరు పదిమంది చొప్పున 2,200 మందిని నిరక్షరాస్యులైన స్త్రీ పురుషులను గుర్తించాలని చెప్పారు.తదనంతరం వేమూరు క్లస్టర్ కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న సంఘాలు, గ్రామ సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని,ప్రతి మహిళకు ఆర్థిక లావాదేవీల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ ప్రాజెక్ట్ నిర్ణయించిన లక్ష్యాల మేరకు పాడి గేదలు,కోళ్ల పెంపకం, సోలార్,గడ్డి పెంపకం,బ్యాంకు లింకేజీ,స్త్రీ నిధి,ఉన్నతి,మొబైల్ బుక్ కీపింగ్,జీవికా పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల సమైక్య ఈసీ సభ్యులు,వివోఎలు,సీసీలు పాల్గొన్నారు.



## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల పాఠశాలలో భారతరత్న సేవామూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్బంగా ఆమె చిత్రపటమునకు పుష్పలంకరణ గావించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా తన సామాజిక సేవల ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి కష్టాల్లోలి ఆపదల్లో ఉన్నవారిని వెతికి అక్కున చేర్చుకొని సేవలు అందించారు. తదుపరి పిల్లలకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, యువ ప్రగతి పథం సభ్యులు రత్నం, పీరయ్య, సిద్దయ్య, భార్గవ్, శ్రీనివాసులు, నరేంద్ర, నాయబ్, కిషోర్ పాల్గొన్నారు.



## ఎరువుల గోడౌన్ల పరిశీలన

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ఎరువుల దుకాణదారులు రైతులకు కావలసిన ఎరువులను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని మండల తహసిల్దారు సుశీల తెలియజేశారు.మంగళవారం మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టాక్ వివరా లు, ఎరువులు విక్రయిస్తున్న ధరలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు.ఖరీఫ్లో రైతులు కావలసిన ఎరువులు అం దుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకు ంటుంది అన్నారు.రైతులకు అవసరం మేర మాత్రమే ఇరు వులు ఏ ఒక్కరికు అధికంగా ఎరువులు అందించవద్దని సూ చించారు.ఎరువులు అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై కేసు లు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు.ఆమెతోపాటు మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్,ఏఎస్ఐ కుమారస్వామి, అధికారులు ఉన్నారు.

## దాతల సహకారంతో మినరల్ వాటర్ ఏర్పాటు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు జగన్ బాబు పాఠశాలలో విద్యార్థులు త్రాగుటకై పడుతున్న ఇబ్బందులను చూసి దాతల సహకారంతో 15000 రూపాయల విలువ గల ఆక్వా గార్డ్‌ని బిగించడం జరిగింది. ఒంగోలు వాస్తవ్యులు బొగ్గవరపు జయ రామారావు, సరోజినీ ఇందుకు సహకరించారు. మనకున్న దానిలో నిరంతరం సేవ చేయాలని ఉద్దేశం గల దంపతులు వారు. సమస్య చెప్పగానే వెంటనే స్పందించి తెచ్చి బిగించమని తెలియజేశారు. చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడమని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా మండల విద్యాశాఖఅధికారి అచ్యుత సుబ్బారావు మాట్లాడుతూ జగన్ ఎక్కడున్నా కూడా ఏస్కూల్లో పని చేసిన కూడా నిరంతరం పాఠశాలకు, పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుంటాడని అభినందించారు. ఈ కార్యక్రమంలో మిషన్‌ని మండల విద్యాశాఖ అధికారి ఏ.సుబ్బారావు, తుమ్మలచెరువు కాంప్లెక్స్ చైర్మన్ వై.శ్రీనివాసరావు టెంకాయ కొట్టి ప్రారంభించారు. విద్యార్థులకు విద్యా సామాగ్రి అనగా పలకలు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ,స్టీల్ ప్లేట్లు గ్లాసులు ఇలా ఎన్నో రకాలుగా వారికి ఉచితంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఎం.అనూష, అలాగే పాఠశాల చైర్మన్, తంగిరాల అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వర పూజకు సిద్ధమైన పూజా సామగ్రి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రధాన కూడళ్ళలో విఘ్నేశ్వర పూజ సామాను,పత్రి అమ్మకానికి సిద్ధంగా ఏర్పాటు చేశారు. మెయిన్ బస్టాండ్ సెంటర్,రథం సెంటర్,కూరగాయల మార్కెట్, చావాలి బస్టాండ్ సెంటర్ అద్దేపల్లి మసీదు వద్ద,లంక గ్రామాల నుండి రైతులు తెచ్చిన మామిడి,ఉసిరి, మారేడు,నేరేడు,నెలవంక, దుర్గార,చంగల్వ తదితర పత్రి సిద్ధం చేసి అమ్మకానికి ఉంచారు. వినాయక చవితి పత్రి తో,స్వామి వారి ప్రతిమలతో వీధులన్నీ కళకళలా డాయి.విఘ్నేశ్వరుని నవ రాత్రుల పూజల విశిష్టతల ఆధారంగా,పత్రి యొక్క ప్రాముఖ్యత ఆధారంగా భక్తులు,కొనుగోలు దారులతో వీధులన్నీ కిక్కిరిశాయి దీంతో భట్టిప్రోలు గ్రామంలోని వీధులన్నీ సందడి నెలకొంది.



## పేకాటరాయుళ్లు అరెస్టు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సుబ్బరాయుడు సత్రం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు మంగళవారం అరెస్టు చేసి వారి వద్దనున్న 2200 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పాఠశాలల పరిశీలించిన జిల్లా పరిశీలకులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెండు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను జిల్లా పరిశీలకులు యన్ కిషోర్ బాబు పరిశీలించారు. మండలంలో ఎంపిపి పాఠశాల పుల్లల చెరువు మెయిన్‌ను సందర్శించారు. అక్కడి ప్రధాన ఉపాధ్యాయులు పూర్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీను బోధన, విద్యార్థుల హాజరు పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై చర్చించి, విద్యార్థులను చదువులో మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించాలని సూచించారు. తరువాత ఎంపిపిఎస్, గంగవరం ఎస్.సి కాలనీ పాఠశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ పాఠశాల వాతావరణం మధ్యాహ్న భోజన పథకం, తరగతి గదుల వినియోగం, విద్యార్థుల విద్యా ప్రమాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల శైక్షణిక ప్రగతికి మరింత కృషి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు క్రమంగా పాఠశాలకు హాజరై, అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల














# ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

## మంత్రులు గొట్టిపాటి, స్వామి, టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలను ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఏలూరి సాంబశివరావు, ఎంఎం కొండయ్య, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులు తెలియజేశారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తిశ్రద్ధలతో హిందువులు గణనాథుడిని ఆరాధిస్తారని ఆయన పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలన్నారు. గణనాధుని ఆశీసులు అందరిపై ఉండాలని, అందరికి మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదని భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రజలను ఏకం చేసి, వారిలో జాతీయ భావాన్ని నింపేందుకు దోహదపడిన ఒక సామాజిక స్ఫూర్తి అన్నారు. అటువంటి గణనాథుని మండపాలకు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని తెలిపారు.






# క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

## ఎస్ఎస్ఎన్ కళాశాల కల్చరల్ ఫెస్ట్‌లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కాలేజిలో కల్చరల్ ఫెస్ట్ ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపిసి - 2025 మార్చిలో జిల్లా ఫస్ట్ వచ్చిన నల్లూరి సావిని 467/470 విద్యార్థికి 25,000 చెక్ బహుమతి ప్రదానం చేశారు. 460 మార్కులు పైన వచ్చిన 17 మంది విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఇలాగే బాగా చదవాలని దీనికి సహకరించిన కాలేజి లెక్చరర్లు, స్టాఫ్‌ను అభినందించారు. అలాగే ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వైయ్. శివానందరెడ్డి, అకాడమిక్ డీన్ యం.జనార్ధన్ రెడ్డి, చైర్మన్ వైయ్. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివానందరెడ్డి మాట్లాడుతూ బాగా చదువుకొనే విద్యార్థులకు మా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంది. జనవరిలో జరిగే జేఈఈ మెయిన్‌లో 99 శాతం సాధించే విద్యార్థులకు లక్ష రూపాయల బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2 వేలకుపైగా వినాయకుని మట్టి ప్రతిమలు

## నగరవాసులకు ఉచితంగా పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్






ఒంగోలు, మేజర్‌న్యూస్ : అందరూ మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రత్నమహల్ సెంటర్, కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్, టిడిపి కార్యాలయం, కొత్తపట్నం బస్ స్టాండ్ నందు వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుటుంబ సభ్యులతో కలిసి ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ విచ్చేశారు. దామచర్ల నాగసత్యలత, కుమార్తెలతో కలిసి నగరవాసులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. నగరంలోని ప్రధాన ప్రదేశాల్లో డిజేఆర్ ట్రస్ట్ ద్వారా మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. అందరూ వినాయన చవితిని ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వైసిపి నాయకుడి బరి తెగింపు

## ప్రభుత్వ స్థలంలో వేసిన షెడ్డును తొలగింపజేసిన అధికారులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పసుపుగల్లులో వైసీపీ మండల కన్వీనర్ ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిశ్రీ రేకుల షెడ్లను అధికారులు మంగళవారం తొలగింపజేశారు. గ్రామ సర్పంచ్ వరగాని బాలసుంద్రరావు ప్రభుత్వ భూమిలో అక్రమంగా రేకుల షెడ్డు ఏర్పాటు చేశారని దానిని తొలగించ డానికి పంచాయతీలో సభ్యులు తీర్మానం చేశారు. గతంలో పసుపుగల్లు గ్రామ సర్పంచిగా పనిచేసిన మహాదేవయ్య సత్రంను ఏర్పాటు చేశారు. సత్రం పక్కనే ప్రజలు తాగునీటి కోసం బావి తవ్వించాడు. ప్రస్తుత వైసీపీ కన్వీనర్ సర్పంచిగా పని చేస్తున్న సమయంలో సత్రం పడేసి భావిని పూడిపేసి వైయస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేశాడు. చింతలపూడి రోడ్డు పక్కన గల స్థలాన్ని ఆక్రమించి అందులో రేకుల షెడ్డు వేసి షాపులకు అద్దెకిచ్చాడు. ప్రస్తుత సర్పంచి ఆ ప్రభుత్వ భూమిలో బస్టాండ్ ఏర్పాటు చేసేందుకు ఆక్రమణలు తొలగింపచేశారు. 2009లో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా పని చేస్తున్న సమయంలో ముండ్లమూరులో షాపులు కూల్చివేయించారని, అదేవిధంగా ముండ్లమూరు ఎస్సీ కాలనీలో దళితులు రేకులు షెడ్యూల్ కూల్చివేయించారని, సింగన్నపాలెంలో వివాదాలు పెట్టారని, వైసీపీ నాయకులకు చిచ్చుపెట్టడం తప్ప ఏమి తెలియదని అంటున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి సిఐ రామారావు, దరిశి ముండ్లమూరు తాళ్లూరు ఎస్ఐలు ఎం.మురళి, కె.కమలాకర్, మల్లికార్జున్, రెవెన్యూ , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బూచేపల్లి ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకో: సోమేపల్లి శ్రీను



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాల వల్లించినట్లే ఉందని ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు అన్నారు. పసుపుగల్లులో ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని మీ పార్టీ కన్వీనర్ షెడ్డు వేశాడని, సర్వే నంబర్ 168, 169 ప్రభుత్వ భూమి కాబట్టే అధికారులు తొలగింపజేశారని పేర్కొన్నారు. మీరు దర్శిలో కూర్చొని సర్వే నెంబర్ 171లో షెడ్డులు తొలగించారంటున్నారని, ఇప్పటికైనా నిజం తెలుసుకోవాలని కోరారు. 2009 నుండి 2014 వరకు నియోజకవర్గంలో మీరు చేసిన ఘన కార్యాలు ఏంటో నియోజకవర్గ ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. 40 మంది రేకులు 40 మంది షాపులు పడవేసి బజారన పడేటట్లు చేశారన్నారు. అసత్య ప్రచారాలు మానుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధిని స్వాగతించాలని హితవు పలికారు.

# డిఎస్సీ ఫలితాల్లో శ్రీవికాస్ ర్యాంకుల ప్రభంజనం

## రాష్ట్రంలో రెండు, జిల్లాలో మొదటి ర్యాంకులు సొంతం - విద్యార్ధులను అభినందించిన కోచింగ్ సెంటర్ యాజమాన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిఎస్సీ ఫలితాల్లో ఒంగోలులో శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో సత్తాను చాటింది. ర్యాంకులు ప్రభంజనం సృష్టించింది. కోచింగ్ సెంటర్ విద్యార్థిని అంజనికి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు, జిల్లా మొదటి ర్యాంకులతో సత్తా చాటడంతో పాటు మూడు ఉద్యోగాలకు ఎంపికైయ్యారు. మరో 30 మందికి ఉద్యోగాలకు ఎంపికైయ్యారు. డిఎస్సీ పరీక్షల్లో ప్రతిభ కబర్చిన విద్యార్థులను వికాస్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె. మోహనరావు, డైరెక్టర్ పి. వీరయ్యలు అభినందించారు. కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన జే. అంజనికి ఎస్.ఏ మ్యాథ్స్ విభాగంలో 93.013 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు, స్టేట్ 2వ రాజ్యాంకు సాధించినది. వీటితో పాటు టిజీటి -80.318 మార్కులతో జోన్ -3 లో రెండవ ర్యాంకు స్టేట్ 9వ ర్యాంకును మ్యాథ్స్ విభాగంలో, జిజీటి -76 మార్కులతో జోన్ - 3లో 4వ ర్యాంకు స్టేట్ 6వ ర్యాంకును సాధించింది. మొత్తం 3 ఉద్యోగాలకు ఎంపిక కాబడిన 1. అంజనిని అభినందనలు తెలిపారు.







1.అంజని తండ్రి జంద్యాల శ్రీనివాసరావు, తల్లి శిరీషా లు ప్రభుత్వ ఉపాధ్యాయులేగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు. ఇదే కోచింగ్ సెంటర్ శిక్షణ పొందిన ఐ. మౌనిక ఎస్‌జీటి విభాగంలో (89.8) మార్కులతో జిల్లా స్థాయిలో 11వ ర్యాంకును, 0. సాత్విక సమంత ఎస్ఏ బయాలజీ విభాగంలో (83.67) మార్కులతో జిల్లా స్థాయిలో 5వ ర్యాంకును, జీ. అరణ ప్రసాద్ ఎస్ఏ మ్యాథ్స్ విభాగంలో (83.77) మార్కులతో జిల్లాస్థాయిలో 10వ ర్యాంకును, పి. పావని ఎస్‌జీటి విభాగంలో (88,90) మార్కులతో జిల్లా స్థాయిలో 21వ ర్యాంకును, డి. ప్రభావతి, ఎస్.ఏ బయాలజీ విభాగంలో 22వ ర్యాంకును, ఏ. దేవ సహాయం ఎస్.ఏ ఇంగ్లీషు విభాగంలో (78.57) మార్కులతో 23వ ర్యాంకును, ఈ. మేరీరాణి ఎస్‌జీటి విభాగంలో (88.7) మార్కులతో 27వ ర్యాంకును, జీ. నరసింహారావు ఎస్ఏ మ్యాథ్స్ విభాగంలో (76.06) మార్కులతో జిల్లా స్థాయిలో 57వ ర్యాంకును కైవసం చేసుకొన్నట్లు శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె. మోహనరావు, డైరెక్టర్ పి. వీరయ్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించి ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం: తుల్లిబిల్లి అశోక్‌బాబు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరిపబ్లికన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు సాగుతున్న యాత్రలో మంగళవారం టంగుటూరు చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు ఆర్టీసీ డిపో నుండి ట్రంకు రోడ్డు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అశోక్ బాబు, దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ భారత



రత్న అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లను దొడ్డి దారిన తీర్పులిచ్చి దళితులకు అన్యాయం చేయటం దుర్మార్గం అన్నారు. భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే నాయకులు ఉత్సాహంగా వర్గీకరణ చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య జరిగిన ఎంసెట్ పరీక్ష ఫలితాలలో మాలలకు ఎక్కువ మార్కులు వచ్చినప్పటికీ కాలేజీ సీట్లు దక్కలేదన్నారు. ఆల్ ఇండియా టెస్ట్ నీట్‌లో ఎక్కువ మార్కులు సాధించిన మాలలకు ఎంబిబిఎస్ సీట్లు రాలేదని తెలిపారు. మాలలకు జరిగిన అన్యాయంపై, క్రిమిలేయర్ విధానంపై, ఎస్సీ వర్గీకరణ రద్దయ్యే వరకు మాలలు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా ఎస్సీ నాయకులు, ప్రజా సంఘాలు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



## మంత్రి అనగాని ఆధ్వర్యంలో అంకుర గణపతి ప్రతిమలు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన అంకుర గణపతి ప్రతిమలను మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయం లో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ నియోజకవర్గ ప్రజలకు అందచేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు నినాదంతో రసాయనిక రంగులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి కాలుష్యకారకాలకు బదులుగా నీటితో వెంటనే కలిసిపోయే స్వచ్ఛమైన మట్టి మొక్కలు నాటుకునేలా ఓ విత్తనంతో తయారు చేసిన అంకుర గణపతి ప్రతిమలను పూజించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పండుగలను ఘనంగా జరుపుకోవాలని మతసామరస్యాలకు అతీతంగా అన్నదమ్ముల కలిసి పండుగ జరుపుకుంటూ నియోజకవర్గ ప్రజలు అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు.



## ఇరువర్గాల దాడులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం దొడ్డం పల్లె గ్రామంలో సోమవారం ఇరు వర్గాల ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో మొత్తం ఐదు మంది గాయపడగా వారందరినీ గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసుకున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. జరిగిన ఘటనపై గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ విచారణ చేపట్టారు.



## మట్టి గణపతులు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం మట్టితో తయారుచేసిన గణపతుల పంపిణీలో కార్యక్రమం భాగంగా మంగళవారం మార్కాపురం పాత బస్టాండ్ పార్క్ వద్ద బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు పంతులు మెస్ శివ కేశవ సహకారంతో 1000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగినది.

## మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాలలో నిర్మల్ శాంతి హృదయురాలు, నోబెల్ అవార్డు గ్రహీత, భారత రత్న మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చిత్రపటానికి కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీన్, పలువురు మాట్లాడుతూ అనాధాలను అభాగ్యులను అక్కున చేర్చుకుని సేవలు చేయడమే లక్ష్యంగా మదర్ థెరిస్సా గొప్ప మానవతా మూర్తి అని కొనియాడారు. అదేవిధంగా అనాధాలకు చేయూత నివ్వాలని కలకత్తా నగరంలో నిర్మల్ హృదయ చారిటీ స్థాపించి వేలాదిమం



దికి సేవలు అందించిన సేవామూర్తి మదర్ థెరిస్సా అని ఆమె సేవలను గుర్తించి అంతర్జాతీయ నోబెల్ శాంతి బహుమతి అదేవిధంగా భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు అందించారని ప్రతిఒక్కరు మదర్ థెరిస్సా జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## తుమ్మలచెరువు, జగన్నాధపురం గ్రామాల్లో 'పొలంపిలుస్తోంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మల చెరువు మరియు జగన్నాధపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్నదేవి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ పథకాలను రైతులకు



తెలియజేశారు. పియంఎఫ్‌బివై పంటల బీమా పథకం ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించి నందున, రైతులు వారు సాగుచేసిన కంది, వరి, సజ్జ, నువ్వులు, మినుము, ప్రత్తి, ఎండుమిరప పైరులకు ప్రీమియంచెల్లింపులు చేసుకోవచ్చని తెలిపారు. ఖరీఫ్ సీజన్లోసాగు చేసిన పైర్లు అన్ని ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. హార్టికల్చర్ అధికారి రమేష్, ఉద్యనశాఖలో ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెవిఓ రమేష్, ఏఈఓ దేవేంద్ర గౌడ్, విఎఎ మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపుల్లో ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరులోని ఎరువులు షాపులను మంగళవారం మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ఎరువులు దుకాణంలో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. పుస్తక నిల్వలను, భౌతికంగా నిల్వ



ఉన్న ఎరువులు బస్తాలను గూడౌన్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ఎరువులను ఖచ్చితంగా ప్రభుత్వం నిర్మించిన ధరలకే రైతులకు విక్రయించాలని ఎరువుల డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా యూరియా ఎరువుకు కృత్రిమ కొరత సృష్టిస్తే ఎరువుల నియంత్రణ చట్టం 1985 కింద కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకచవితి శుభాకాంక్షలు: బిజెపి నేత ఏలూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు , హిందూ బంధువులు,



బీజేపీ నాయకులు, కార్యకర్తలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అలాగే ఈ పం డుగను పర్యావరణహితంగా మట్టి వినాయక విగ్రహాలతో జరుపుకొని, పర్యావరణాన్ని కాపా డటం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు.. ఇక గణనాథుడి ఆశీస్సులు కూటమి ప్రభు త్వంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.. అలాగే వినాయక విగ్రహాల నిమజ్జనం సం దర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## ఓలేరు,గొరిగపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓలేరు,గొరిగపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, యూరియా ను అధికంగా వాడటం వల్ల వచ్చే నష్టాలను తెలియచేశారు. కేవలం నిర్దిష్ట మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని,అలా కాకుండా విపరీతంగా పంటకి ఎరువులు వేయటం వల్ల మేలు కంటే నష్టమే ఎక్కువ ఉంటుందని తెలిపారు. తర్వాత ఆయా గ్రామాల్లో వరి పంటని పరిశీలించారు. వరిలో ఆకు ముడత పురుగుని గుర్తించారు. ప్రస్తుతానికి ఉధృతి తక్కువగా ఉంది కావున రసాయన పురుగు మందులు అవసరం లేదని తెలిపారు. ఒకవేళ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఫ్లూబెండ మైడ్ 0.5 మి.లీ/లీటరు నీటికి లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఇ ఓలు కారంకి లక్ష్మీ ప్రసన్న,వి.బుష్,టి.అఖిల,విఎఎలు సుష్మ, జ్యోతి,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు



## రైతులు యూరియాపై అపోహలు నమ్మవద్దు

రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులు యూరియా యొక్క కొరత ఉందని అ అపోహలు నమ్మి అధిక మొత్తంలో కొనుగోలు చేసి ఒకటి రెండు మూడు డోస్ లకు గాను ఒకేసారి తీసుకెళ్లడం వలన ఇబ్బంది కలుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ మహేష్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని రాజు కాలువ గంగిడిపాలెం గ్రామాలలో వ్యవసాయ అనుబంధ సకల వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మహేష్ బాబు మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సంవత్సరానికి గాను ఈ పంట నమోదు కార్యక్రమానికి రైతులందరూ నమోదు చేసుకోవాలని ఎవరైతే అన్నదాత సుఖీభవ పడని వారు ఉంటే అర్జీ రూపంలో తెలియపరచాలని సూచించారు. ఏ నెలలో వేయాల్సిన ఎరువు ఆ నెలలోనే తీసుకోవాలని రెండో పంటకి రెండు మూడు రోజులకు ఒకేసారి తీసుకెళ్లకూడదని అవగాహన కల్పించారు. గ్రామంలో పంటలు యొక్క పరిస్థితుల్ని పంట పొలాల వద్దకు వెళ్ళి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాజుకాలువ రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న ఎరువుల నిల్వలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ గోపిరాజు ,ఎంపీఈఓ సతీష్ గ్రామ రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మట్టి వినాయక ప్రతిమలు మాత్రమే వాడాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: సహజ సిద్ధంగా చేసిన మట్టి వినాయక ప్రతిమలు మాత్రమే వాడాలని రోటరీ అధ్యక్షులు బాచిన శవధర పూర్ణచంద్రరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో, వినాయక చవితి పర్వదిన సందర్భంగా, మట్టి వినాయక ప్రతిమలు భక్తులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ బాచిన శివ ధర పూర్ణ చంద్రరావు, సెక్రెటరీ అలహరి హరిప్రసాద్,పూర్వ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ,షేక్ మొహమ్మద్ రఫీ,చప్పిడి వీరయ్య,పువ్వాడ రామకోటేశ్వరావు,అంజాద్ బాషా, తదితరులు పాల్గొన్నారు. ప్రకృతిలో కాలుష్య నివారణ కొరకు సహజ సిద్ధంగా చేసిన మట్టి వినాయకులను ప్రతిమలు మాత్రమే వాడాలని, కృత్రిమంగా తయారైనటువంటి (ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్) కృత్రిమ రంగులు కలిపి తయారుచేసిన వినాయక ప్రతిమలను వాడ వద్దని దీనివలన జల కాలుష్యం ఎక్కువ అవుతుందని దానివల్ల ప్రాణహాని కలుగుతుందన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

చీరాల, మేజర్‌న్యూస్: మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఉండాలని ఆర్డీవో చంద్ర శేఖర్ నాయుడు అన్నారు. చీరాలలో ఉచితంగా వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. స్థానిక కొట్ల బజారు చెందిన ఓగేటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో సిద్ధునాథ్, విశ్వనాథ్, యశ్వంత్ సౌజన్యంతో వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను వ్రత కల్పం పుస్తకాలను ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. 2015 నుంచి కాలుష్యాన్ని నియంత్రణలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఏడాది మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న యువతను ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ప్రశంశించారు. ప్రతి ఒక్కరూ వీరిని స్పూర్తిగా తీసుకొని మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ గోపీకృష్ణ, సిఐ సుబ్బారావు, డిఐ ముసలయ్య, మంచికంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో 650 మట్టి వినాయక ప్రతిమలతోపాటు వినాయక వ్రతకల్పములు ఉచితముగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ కోసం, ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగుబైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, పాబోలు వెంకటేశ్వర్లు, దొప్పలపూడి శేషబాబు, పంబి సదానందరెడ్డి, కాసా అశోక్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రైతులు ఈపంట నమోదు చేయించుకోవాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులు తాము వేసిన పంటలకు తప్పనిసరిగా ఈపంట నమోదు చేయించుకోవాలని అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం కింద రుసుం చెల్లించి పంటలకు భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు తెలిపారు.మంగళవారం మండలంలోని ఏ.కొత్తపల్లి, ముండ్లపాడు గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏఓ రైతులు వేసిన పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు అధికదిగుబడి సాధించడానికి పలుసూచనలు చేశారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి రైతులు ఈపంట నమోదు ఫసల్ భీమా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మధుబాబు, వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

## మండలంలో వినాయక చవితి సందడి

చీరాల, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా చీరాల పట్టణంలోని సందడి నెలకొంది. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద గణపయ్య పూజకు సంబంధించిన వివిధ సామాగ్రిని కొనుగోలు ప్రజల పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మట్టి వినాయకులు ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా పూలు, పండ్లు, పత్రి దుకాణాలు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని ఒకటో పట్టణ సీఐ సూరేపల్లి సుబ్బారావు పోలీస్ సిబ్బంది ద్వారా పర్యవేక్షించారు. మార్కెట్లను అడ్డుగా వాహనాలను వెనుకకు మళ్ళించారు.

# వినాయకచవితి ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన



చీరాలరూరల్, మేజర్‌న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు క్రమశిక్షణ తెలుగు పండుగల సాంప్రదాయ సాంస్కృతిపై వారికి అవగాహన కల్పించి తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని ప్రిన్సిపల్ నిరుపమ అన్నారు. మంగళవారం వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీలోని నారాయణ స్కూల్లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేనేజ్‌మెంట్ సభ్యులు అందరూ కలిసి ఈ పూజల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో వినాయక స్వామిని ఆరాధించారు. స్కూల్ ఆవరణంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలు నేర్పడమే కాకుండా క్రమశిక్షణ, సాంప్రదాయాలు, విలువలపై అవగాహన కల్పించడం నారాయణ స్కూల్ ముఖ్య లక్ష్యం. పండుగలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. అందుకే ప్రతి సంవత్సరం మా స్కూల్లో వినాయక చవితి పూజలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నాం. ఈ ఏడాది కూడా విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యతను వివరించి వారిలో ఆధ్యాత్మికత, సాంస్కృతిక విలువలను పెంపొందించాం" అని పేర్కొన్నారు.పిల్లలకు చిన్న వయసులోనే పండుగల సారాంశం, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ, ఆధ్యాత్మిక భావజాలాన్ని పరిచయం చేయడం ద్వారా వారిని సమగ్ర వ్యక్తిత్వంతో తీర్చిదిద్దగలమని ఆయన తెలిపారు.విద్యార్థులు భక్తి గీతాలు, శ్లోకాలు పాడుతూ పూజలో పాల్గొనగా, ఉపాధ్యాయులు పండుగల వెనుక ఉన్న సాంస్కృతిక భావజాలాన్ని వివరించారు. చివరగా విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు. వేడుకలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు విజయ భాస్కర్ రెడ్డి, పెద్ది రెడ్డి, శ్రీనివాస్‌ల సహకారాన్ని ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డిజిటల్ ఆరోగ్య వ్యవస్థతో రోగి ఆరోగ్య సంరక్షణ





బాపట్ల, మేజర్‌న్యూస్: డిజిటల్ ఆరోగ్య వ్యవస్థతో రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రంలో మంగళవారం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పై పీహెచ్సీ వైద్యులకు స్టాఫ్ నర్స్ లకు ఫామ్స్ సిస్టర్ ల్యాబ్ టెక్నీషియన్లకు డిఎంహెచ్వో ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ సమగ్రమైన డిజిటల్ ఆరోగ్య వ్యవస్థను తీసుకురావడం ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నెంబర్ డిజిటల్ ఐడి అని భోగి ఆరోగ్య రికార్డులను సురక్షితంగా నిల్వ చేయడం జరుగుతుందని రోగి ఎప్పుడైనా రికార్డులను చూసుకోవచ్చని తెలిపారు. తప్పనిసరిగా ప్రతి రోగి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.డిజిటల్ ఆరోగ్య వ్యవస్థతో రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ ఏ బి డి యం లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కన్సల్టెంట్ సుశీల, డిపిఎమ్ఓ డాక్టర్ మనోజ్, డిపిఓ ప్రేమ పావని, పీహెచ్సీ వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డంపల్లి గ్రామంలో ఇరువర్గాల దాడులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం దొడ్డం పల్లె గ్రామంలో సోమవారం ఇరువర్గాల మధ్య దాడులు జరిగినవి. స్థానికుల సమాచారం మేరకు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునే సందర్భంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగి దాడులు చేసుకున్నారని తెలిపారు.ఈ ఘటనలో మొత్తం ఐదు మంది గాయపడగా వారందరినీ గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. .జరిగిన ఘటనపై గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ తమ సిబ్బందితో గ్రామానికి, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విచారణ చేపట్టారు.

## కూటమి ప్రభుత్వం విజయవంతంగా మెగా డీఎస్సీ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీని విజయవంతంగా చేపట్టినట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్.విజయ్ కుమార్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ మెగా డీఎస్సీ ని నిర్వహించి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలను కల్పించినట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 16,347 టీచర్ పోస్టులను ఈ మెగాడీఎస్సీలో చేపట్టినట్టు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ జరక్కుండా పరోక్షంగా తన వర్గీయులు చే 24 కేసులు వేయించారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆరోపించారు. మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించినందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. నేటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన 14 ఏళ్ల సీఎం పరిపాలనలో 13 మెగా డీఎస్సీల ద్వారా 1,80,208 టీచర్ పోస్టులను భర్తీ చేశారని ఇందుకు సీఎం చంద్రబాబు నాయు డుకు ఎమ్మె ల్యే విజయ్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా 2014 -2019 నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో రెండు మెగా డీఎస్సీ ల ద్వారా 18,000 మందికి ఉపాధ్యాయ పోస్టులు కల్పించారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. విద్యా ర్థులకు పాఠశాలలో మౌలిక వసతులు కల్ప నకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకం గా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలిపారు. విద్యావంతులైన నిరుద్యోగ యువ తకు ఈ మెగా డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయల పోస్టులను ఉద్యోగ అవకాశాలు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవం తంగా నిర్వ హించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.




## ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం కేంద్రం అయిన తర్లు పాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ సాయి ట్రేడర్స్ ఎరువుల దుకాణం నందు తర్లుపాడు మండల తహసీల్దార్ కిషోర్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పి.జోష్నాదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టాక్ నిల్వలు స్టాక్ బోర్డు నందు ప్రతి రోజు అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

## ముక్కు సుబ్బమ్మ మృతదేహానికి ముక్కు నర్సారెడ్డి నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముక్కు నరసారెడ్డి తల్లి ముక్కు సుబ్బమ్మ అనారోగ్యంతో మృతి చెందారు ఆమె మృతదేహానికి కనిగిరి ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షులు కుందూరు నారాయణరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, గాయం సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, నాయకులు పాల్గొన్నారు.



## ముక్కు సుబ్బమ్మ మృతదేహానికి టిడిపి నాయకులు ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముక్కు నాసర్ రెడ్డి తల్లి ముక్కు సుబ్బమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి. మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య సుమిత్ర తిరుపతిరెడ్డి, తిమ్మారెడ్డి పల్లి గ్రామం నీటి సంఘం అధ్యక్షులు ముక్కు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణ







ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆక్రమణకు కాదేది అనర్హం అనే రీతిలో ప్రభుత్వ భూములు ఆక్రమణ గురవుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. రచ్చ లక్షల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను ఆక్రమణదారులు ఆక్రమించుకుంటున్న రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. మండలంలోని చింతలపూడి చింతల పూడి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు దానిని ఆక్రమించుకున్నారు. ఆక్రమణదారుడు ఆక్రమణతో ఆగకుండా ఒక అడుగు ముందుకేసి చాపల చెరువు ఏసేందుకు సిద్ధమయ్యాడు. అందులో భాగంగా మంగళవారం ప్రభుత్వ భూమిలో జెసిబి సహాయం తో చెరువులతో వించి కట్టలు వేసే పనిలో నిమగ్న మయ్యాడు విషయం తెలుసుకున్న చింతలపూడి గ్రామస్తులు ఇది ప్రభుత్వ భూమిని ఈ భూమితో మీకేంటి సంబంధం అని ఆక్రమణదారులను నిలదీశారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో ప్రస్తుతానికి చేపల చెరువు వేసే పనులను నిలిపివేశారు. రెవిన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి ఆక్రమణ గురికాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## యడవల్లి, గంటవనిపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవనిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన ప్రతి పంటను సందర్శించి ప్రతి పంటలో సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేయడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా ఈ- పంట డిజిటల్ సర్వే గ్రామంలో ఉన్న అన్ని సర్వే నెంబర్ లను గ్రామ వ్యవసాయ సహాయకులు జియో కోఆర్డినేషన్ ద్వారా పంటలను నమోదు చేస్తున్నారు. కాబట్టి రైతులందరు తప్పనిసరిగా మీరు సాగు చేసిన పంటలను అన్నింటిని సెప్టెంబర్ 15వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు కృష్ణవేణి, ఏపీ సి.ఎన్.ఎం .సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామంలోని స్టేట్ బ్యాంకు ఎదురు ఖానా వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ సందర్భంగా పర్యావరణం కాపాడుకోవటం మన అందరి బాధ్యత అని 500 ఉచిత మట్టి వినాయక ప్రతిమలు కొండ్రగుంట వెంకట్రావు సహకారంతో పంపిణీ కార్యక్రమం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్టూరు ఎస్సై సైదా, మార్టూరు ఈవో శ్రీనివాసరావు, రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు కార్యదర్శి చెరుకూరు నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, ఇంటూరి ఆంజనేయులు, మద్దుమాల కోటేశ్వరరావు, కొర్రపాటి కాజారావు, రొటేరియన్స్ పుచ్చకాయల సుబ్బరామయ్య, సత్యనారాయణ, శేషు బాబు, అంకయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అందుబాటులో 155 టన్నుల యూరియా నిల్వలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో రైతు సేవా కేంద్రాల్లో 111 టన్నులు ,ప్రయివేటు ఎరువుల దుకాణాలలో 44 టన్నులు మొత్తం 155 టన్నులు యూరియా నిల్వలు ఉన్నట్లు ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి ,ఏడీఏ షేక్ జైనులాబ్దిన్ తెలిపారు .పట్టణంలోని శ్రీవాసవీ ఫెర్టిలైజర్స్ ,మన గ్రోమోర్ ,ఎస్ ఎల్ ఆగ్రో క్లినిక్ ఎరువుల దుకాణాలను ఆర్డీఓ ,ఏడీఏ లు మంగళవారం తనిఖీ చేశారు .దుకాణాల లోని ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిష్టర్లు, ఈ పాస్ మిషన్లలో లెక్కలు సరిపోయాయో లేదా అని పరిశీలించారు. యూరియా రేటు ,రైతులు ఏయే పంటలకు వాడుతున్నారని దుకాణాల యజమా నులను అడిగి గడ్డి జొన్న ,వరి ,మొక్క జొన్న , సజ్జ పంటలలో వాడుతున్నారని తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా విక్రయించే ముందు రైతులకు నిజంగా అవసరం ఉందా లేదా అని నిర్ధారించుకొని ఒక్కొక్క రైతుకు 5 బస్తాలు కంటే ఎక్కువ ఇవ్వరాదని ప్రయివేటు దుకాణదారులకు ,గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు .అక్రమ రవాణా,అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెట్ పై నిఘా ఉంచడం జరిగిందని చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే అట్టి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీలలో తహశీల్దార్ ఏ.రవి శంకర్ ఉన్నారు.



## కర్నూల్-గుంటూరు జాతీయ రహదారిపై ధర్నా

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో జాతీయ రహదారి పై ట్రాక్టర్లు అడ్డుగా పెట్టి ధర్నా చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో పెద్ద బొమ్మలాపురం గ్రామస్థుడు శ్రీనివాస్ మృతి చెందాడని ఆగ్రహంతో జాతీయ రహదారిపై గ్రామస్తులు ధర్నా చేశారు. ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డంగా పెట్టడంతో గ్రామస్తులు సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ అంతాయం ఏర్పడింది. కర్నూలు -గుంటూరు జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రమాద సూచికలు సర్వీస్ రోడ్డు డ్రైనేజీ సేఫ్టీ గ్రిల్ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పెద్దదోర్నాల ఎస్ఐ వి.మహేష్ పోలీస్ సిబ్బంది చిన్న గుడిపాడు గ్రామస్తులతో చర్చించి ట్రాఫిక్ పునరుద్ధరించారు. పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలకు దిగితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



## రేషన్ దుకాణాలను తహసీల్దార్ తనిఖీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నారాయణ పల్లి వీరరామపురం గ్రామాలకు చెందిన రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్ ఎస్.కె నాగుల్ మీరా డీలర్లతో కలిసి స్టాక్ వివరములను, వసతులను తెలుసుకున్నారు. 65 సంవత్సరముల పైబడిన వారికి తప్పకుండా ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయవలెనని ఆదేశించారు. నిత్యావసర సరుకుల పంపిణీ విషయములో ఎటువంటి అవకతవకలు జరిగిన తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధముగా వేములపాడులో మండల అగ్రికల్చర్ అధికారి వారితో కలిసి ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి అక్కడి స్టాక్ వివరములు తెలుసుకున్నారు. తహశీల్దార్‌తో పాటు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, జూనియర్ అసిస్టెంట్ రసూల్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం



చీరాల, మేజర్‌న్యూస్: మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వలన పర్యావరణం సురక్షితంగా ఉండి గ్రీన్ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ఆదిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొ ండయ్య అన్నారు. మంగళవారం చీరాల గడియారస్తంభం సెంటర్లో చీరాల నియోజకవర్గ తెలుగు యువత నాయకులు దోగిపర్తి బాలకృష్ణ 1000 మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కొండయ్య స్వయంగా విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావర ణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్ర హాలకు బదులుగా సహజమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రజలు ఎంచుకోవాలని సూచిం చారు. గణేష్ నవరాత్రి వేడుకల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవుల అశోక్, కోటి మోహన్ కృష్ణ, గొర్ల నరేంద్ర, గవిని భాను, బుర్ల వెంకటేష్, నాయకులు పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజీపీగా సీనియర్ న్యాయవాది బత్తుల రామకోటయ్య



అద్దంకి న్యాయస్థానంలో ఏజీపీగా సీనియర్ న్యాయవాది బత్తుల రామకోటయ్యను రాష్ట్రప్రభుత్వం నియమించింది. ఆమేరకు న్యాయశాఖ కార్యదర్శి జీ ప్రతిభాదేవి ద్వారా మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెదేపా న్యాయవిభాగం బాపట్ల జిల్లా అధ్యక్షులుగా పని చేశారు. తన నియామకానికి సహకరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. రామకోటయ్య నియామకాన్ని అభినందిస్తూ పలువురు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## గ్రామీణ విద్యార్థులకు రవాణా అలవెన్స్ చెల్లించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు లేని పలుగ్రామాలకు చెందిన విద్యార్థులు కిలోమీటర్ దూరం పైన వెళ్లి చదువుకునేందుకు ప్రభుత్వం ఆటోరవాణా సౌకర్యం కల్పించినందున విద్యార్థులకు వెంటనే రవాణాఖర్చులు మంజూరు చేయాలని మండల ఎపిటిఎఫ్ అధ్యక్షుడు తోటశ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి విద్యార్థులు నడచి రావాలంటే కష్టమైనదని అందుకు ప్రభుత్వం గతంలో రవాణాఖర్చులు చెల్లించినట్లు నిబంధనలతో రవాణాఖర్చులు చెల్లించక పోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడంలేదని విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వెంటనే రవాణా అలవెన్స్ మంజూరుచేసి విద్యార్థుల చదువుకు అడ్డంకులు తొలగించాలని ఎపిటిఎఫ్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎలుకలమందు తిన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

అద్దంకి, మేజర్‌న్యూస్: ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.పోలీసులు అందించిన సమాచారం మేరకు అద్దంకి పట్టణంలోని బత్తులవారి పాలెం కు చెందిన డి. రవి ఇంటి వద్ద గల ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బంధువులు ఆయన్ను తొలుత అద్దంకి అనంతరం ఒంగోలు ఆసుపత్రులకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలి ంచగా మంగళవారం ఉదయం మృతిచెందినట్లు ఆసుపత్రి నుంచి సమాచారం అందింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఘనంగా భూచేపల్లి వెంకాయమ్మ పుట్టినరోజు వేడుకలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా జడ్పి చైర్-పర్సన్ భూచేపల్లి వెంకాయమ్మ పుట్టినరోజు వేడుకలను మండల వైసీపీ కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ వచ్చే వైసీపీ ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ ఎంప్లాయిస్, పెన్ష నర్స్ వింగ్ అధ్యక్షులు మార్కాపురం వెంకట రామారావు, మండల ఉపాధ్యక్షులు మేడికొండ సునీల్, మండల సెక్రటరీ ఆసోది సూరినారాయణరెడ్డి, గుమ్మడి ఉమాశంకర్ రెడ్డి, వాటంబీటి బసవయ్య, కమల మరియదాస్, వాటుపల్లి రాములు, షేక్ సైదా, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ వెంకాయమ్మకు సన్నీ జన్మదిన శుభాకాంక్షలు



మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదినోత్సవం చీమకుర్తిలోని వారి నివాసంలో మంగళవారం జిల్లా పరిషత్ వైస్ ఛైర్పర్సన్ తనయులు యువనాయకులు గర్నేపూడి రవిచంద్(సన్నీ) వారి సతీమణి అనూష (జెన్నీ) పర్చూరు నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు ఆసోది బ్రాహ్మ రెడ్డి, ద్రోణాదుల గ్రామ సర్పంచ్ వంకాయలపాటి భాగ్యరావు, బొల్లాపల్లి బెన్నిబాబు, నూకతోటి శామ్యూల్ దొప్పలపూడి నాగార్జున కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కేపీ నాగార్జునరెడ్డిని ఆహ్వానించిన నవవస్త్ర గణపతి కమిటీ సభ్యులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నీ రేడియో బాబి సెంటర్లో గల విశిష్టమైన శ్రీనవవస్త్ర గణపతి అష్టమదశ(18వ) వార్షికోత్సవ మహోత్సవం నకు కుటుంబసమేతంగాపాల్గొనవలసినదిగా గిద్దలూరు నియోజక వర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జి కె.పి నాగార్జున రెడ్డిని నవ వస్త్ర గణపతి కమిటీసభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మానం పాల్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు ఎర్ర వెంకటరామిరెడ్డి, మానం రమణారెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

## బూచేపల్లి వెంకాయమ్మకి అన్నా పుట్టినరోజు శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ జన్మదినం సందర్భంగా దుశ్శాలువా, బొకేతో గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## చిరు ఉద్యోగి అండగా నిలిచిన యుటిఎఫ్



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రంలో బాధ్యతాయుతంగా పని చేస్తున్న సంఘం హక్కుల కోసం ఎంత పోరాటం చేస్తుందో బాధ్యతలకు కూడా అంతే కట్టుబడి పని చేస్తుంది రాష్ట్ర సంఘం ఆదేశాలను మండల స్థాయిల్లోకి తీసుకు వెళుతూ ఎప్పటి కప్పుడు అప్రమత్తతో ఉంటుంది. వీటితో పాటు సామాజిక బాధ్యత కూడా సంఘ స్థాపకులు కార్య కర్తల కు అలవాటు చేస్తారని యుటిఎఫ్ నాయకులు అన్నారు. ఆదిశాలో భాగంగా దర్శియం. ఆర్. సి నందు ఉపాధ్యాయులకు సేవలందిస్తూ ,విద్యా కార్యక్రమాలను మండల స్థాయిలో ఉపాధ్యాయులకు అందిస్తూ ఇటీవల హృదయ సంబంధిత సమస్యతో శస్త్ర చికిచ్చ చేయించుకుని ఆర్థిక పరమైన సమస్యలతో వున్న ఏషోబుకి దర్శి మండల యుటిఎఫ్ శాఖ పక్షాన 51 మంది యుటిఎఫ్ కార్యకర్తలు 36600లను డేటా ఆపరేటర్ ఏశోభుకి దర్శి మండల విద్యాధికారులు కె.రఘురామయ్య, రమాదేవి చేతల మీదుగా నగదును అందచేశారు. దర్శి మండల శాఖ పక్షాన త్వరగా కోలుకుని ఆరోగ్య వంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ జి విజయ్ కుమార్ జిల్లా కార్యదర్శులు టి.రాజశేఖర్, మీనిగ శ్రీను, మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి పి.ఖాసిం, సహాధ్యక్షులు అట్లూరి రామారావు, గౌరవాధ్యక్షులు ఎం.యలమందారెడ్డి, సహాధ్యక్షురాలు ఎల్ఆర్ స్రవంతి, మహిళా కన్వీనర్ బి.అరుణ కుమారి, బి అనసూయ, జిల్లా కౌన్సిల్ సభ్యులు టీ.చెంచయ్య షేక్ అల్లాబక్ష మీరా, ఇట్లా వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, సిహెచ్ తిరుపతి రెడ్డి, రోశయ్య, బాజీ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు




మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాటివారి పాలెం గ్రామం ఎంపిపీ స్కూల్ వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో సేవకు మారుపేరు అయిన మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దీనిలో భాగంగా 60 మంది విద్యార్థిని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో శ్రీనివాసరావు సహకారంతో సుమారు 5000 రూపాయలు నోట్ బుక్స్ పెన్సిల్స్ స్టేషనరీ ఐటమ్స్, స్వీట్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు,కిషోర్ కుమార్ హెడ్ మాస్టారు, స్కూల్ టీచర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సానికొమ్ము కొండారెడ్డి మృతదేహానికి టిడిపి నాయకులు నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము రాఘవరెడ్డి సోదరుడు కొండారెడ్డి మంగళవారం హఠాత్తుగా మరణించారు ఆయన మృతదేహాన్ని కనిగిరి ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షలు కుందూరు నారాయణరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, గాయం సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, నాయకులు పాల్గొన్నారు.





## కృషి, పట్టుదల, సాధనతోనే విజయాన్ని సాధించవచ్చు

పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు కృషి పట్టుదల సాధన తోనే విజయాన్ని సాధించవచ్చు అని తాసిల్దార్ ఎం వి.కృష్ణారెడ్డి అన్నారు. శ్రీ వీరిశెట్టి కాలేజీ ఫ్రెషర్స్ డే కార్యక్రమం మంగళవారం చైతన్య భారతి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాలేజీ కరెస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన తహసీల్దార్ మాట్లాడుతూ కృషి, పట్టుదల, సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ళు వెదకటం లాంటిదని పేర్కొన్నారు. బిట్స్ అమరావతి ఫౌండేషన్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, బిట్స్ విద్యాసంస్థలు అధినేత బెల్లంకొండ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సంస్కారం లేని చదువు స్మశానం లోని శవం లాంటిదన్నారు. విద్యార్థులు సంస్కారంతో కూడిన విద్యను అభ్య సించాలన్నారు. మొగ్గ ఏవిధంగా అయితే పుష్పంగా వికసించి రంగును, పరిమళాన్ని వెదజల్లుతుందో అదేవిధంగా విద్యార్థులు తమలో అంతర్లీనంగా ఉన్న సుగుణాలను, మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని వికసింప చేసుకోవాలన్నారు. మాజీ జడ్పిటిసి కాటూరి నారాయణ బాబు ,విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గంటా సాయి సురేష్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు గర్వం, అహంకారం విడనాడాలని సూచించారు.పండ్లు ఉన్న చెట్లు వంగి ఉన్నట్లే ఎదిగే కొద్ది ఒదిగి ఉన్నవారే మహానీయులుగా గొప్పవారుగా వెలుగొందుతారని పేర్కొన్నారు.అలాగే విద్యార్థులు చదువుతో పాటు జన్మనిచ్చిన తల్లిదండ్రులను పెద్దలను గౌరవించిన ఎడల చదువుకుంటున్న చదువుకు సార్ధకత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ డీజే బాబు, బిట్స్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, వి.శె.కాలేజీ డైరెక్టర్ కృష్ణంరాజు, ప్రిన్సిపాల్ నరసింహారావు,అధ్యాపకులు కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

## వెంకయ్య ఆశ్రమంలో రోటరీ క్లబ్ అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీమతి ధూళిపాళ్ళ శ్రావణి పుట్టినరోజు సందర్భంగా భర్త ధూళిపాళ్ళ పున్నారావు, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో అన్న దానం చేశారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావుకి ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ఊట్ల



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు మంగళవారం తాడేపల్లి లోని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గెస్ట్ హౌస్ లో వైసిపి సీనియర్ నాయకులు సజ్జల రామ కృష్ణారెడ్డిని కలిశారు మండలంలోని పార్టీ కార్యకలాపాలపై పలు విషయాలపై చర్చించినట్లు ఊట్ల నాగేశ్వరరావు తెలిపారు త్వరలో జరగనున్న పంచాయితీ ఎన్నికలు తదితర విషయాలపై చర్చించినట్లు నాగేశ్వరరావు తెలిపారు.

## ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్:హెచ్.ఐ.వి ఎయిడ్స్‌వ్యాధి నియంత్రించడంలో ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతొ పనిచేయాలని హెచ్.ఐ.వి. ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత విడనాడాలని, హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని నాగులప్పలపాడు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి.ఐ ఔట్రీచ్‌వర్కర్ పేర్కొన్నారు. బుధవారం మద్దిరాల పాడులోని కళ్యాణి ఆక్వా హ్యాచరీస్ నందు మహిళలకు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా విష ఆధ్వర్యంలో ఆగస్టు 12వ తారీకు నుండి అక్టోబర్ 12 వ తారీకు వరకు చేపట్టిన హెచ్ఐవి ఎయిడ్స్ పూర్తి స్థాయిలో నియంత్రణ లక్ష్యంతో ఏర్పాటు అవగాహన చేపడుతున్నారు.



## కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలి : జడ్జి బి.రూపశ్రీ

కనిగిరి, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ అన్నారు .మంగళవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు.కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని న్యాయ వాదులకు సూచించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలాత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని సివిల్, క్రిమినల్, భరణం, బ్యాంక్ కు సంబంధించిన కేసులను పరిష్కరించుకోనే విధంగా లాయర్లు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని న్యాయవాదులు పాల్గొన్నారు.



## నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు

కనిగిరి, మేజర్‌న్యూస్: నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చునని ప్రభుత్వం వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య తెలిపారు.ప్రకాశం జిల్లా కలెక్టర్ , డిఎంహెచ్ఓ ఆదేశాలు మేరకు కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్య శాల నందు నేత్రధాన పక్షోత్సవాల కరపత్రాలు మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరణించిన వారి నేత్రాలతో అంధులకు చూపు తెప్పించవచ్చని అన్నారు. ప్రపంచంలో వున్న అందుల్లో భారతదేశంలో నాలుగవ వంతు ఉన్నారని తెలియజేశారు. నేత్ర దానం కోసం ముందుగానే నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యుల ఆమోదంతో కూడా నేత్ర దానం చేయవచ్చని వివరించారు. వ్యక్తి మరణించిన ఆరు గంటలలోపు నేత్రాలను వేరుచేస్తే ఇతరులకు అమర్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రెడ్డి, సృజన కుమారి, మునెంద్రమ్మ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు: మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సకల శుభాలు కలగజేయాలని ఆ వినాయకుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మీ కుటుంబ ప్రగతికి ,లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా వినాయకుడు అనుగ్రహించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.



## ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం రైతు సేవ కేంద్రంలో ప్రభుత్వము మంజూరు చేసిన సబ్సిడీ గడ్డి జొన్నలు రైతులకు పంపిణీ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అధికారులు మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య సుమిత్ర తిరుపతిరెడ్డి మరియు ఉమ్మనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలనాటి చిన్నకోటయ్య బలరాం, సచివాలయ పరిధిలోగల రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా సయ్యద్ యాసిన్ ఎంపిక



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రాంత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కి చెందిన కామ్రేడ్ సయ్యద్ యాసిన్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో ఘనంగా జరిగిన సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా నాయకులుగా పలు బాధ్యతలు చేపట్టి విద్యార్థి యువజన సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఆనాడు పనైనా చూపండి, తిండైన పెట్టండి అని ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది. అదే స్ఫూర్తితో అనేక ఉద్యమాలు చేసిన కామ్రేడ్ సయ్యద్ యాసిన్ తన కుటుంబంలో పెద్ద దిక్కు అయినా తన తండ్రిని అనారోగ్యంతో కోల్పోవడం జరిగిoది. కొన్నాళ్లు న్యాయవాద వృత్తిలో గుమస్తాగా కొనసాగుతున్నప్పటికీ ఉద్యమ నేపథ్యం వీడక విశాలాంధ్ర విలేఖరిగా బాధ్యతలు చేపట్టారు .అనంతరం సిపిఐ మండల కార్యదర్శిగా నియోజకవర్గ కార్యదర్శిగా అలాగే జిల్లా కార్యవర్గ సభ్యునిగా పలు బాధ్యతలు నిర్వహిస్తూ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు.కరోనా కాలంలో తన కుటుంబంలో ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ కనిగిరి ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెట్టడం కోసం పలు ప్రజా సంఘాల బాధ్యునిగా సేవా సంఘాల నాయకునిగా పలు సేవలందించి కనిగిరి ప్రాంతంలో మన్ననలు పొందుతున్న కామ్రేడ్ యాసీన్ పార్టీకి అంకితమై నిబద్ధత కలిగి నిజాయితీగా పనిచేస్తున్న కామ్రేడ్ సయ్యద్ యాసీన్ సేవలను గుర్తించిన రాష్ట్ర పార్టీ ఆయనను రాష్ట్ర సమితి సభ్యునిగా ఎంపిక చేయడం జరిగింది. కామ్రేడ్ సయ్యద్ యాసీన్ ను రాష్ట్ర సమితి సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజాతంత్ర వాదులు మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో తన తాజా పదవిపై స్పందిస్తూ కామ్రేడ్ సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే కమ్యూనిస్టు సిద్ధాంతాల పై నాకు అపారమైన నమ్మకం ఉంది. నాపై పార్టీ ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, బడుగు, బలహీన, వర్గాల తోపాటు కార్మిక, కర్షక వర్గాల సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ తరపున మరింతగా పోరాడతానని తెలిపారు.

## ఒడా ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన దేవకి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజాసేవే పరమావధిగా కష్టపడి పని చేసే వారికి జనసేన పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందని అఖిల భారత ఆర్యవైశ్య అన్నదాన సత్రాల కమిటీ చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు అన్నారు .నిజాయితీ, నిబద్ధత గల నేతలకు సముచిత స్థానం కల్పించడంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఎప్పుడూ ముందుంటారని ఆయన స్పష్టం చేశారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా షేక్ రియాజ్ నియామకమే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులైన జనసేన నేత షేక్ రియాజ్‌ను అఖిల భారత ఆర్యవైశ్య అన్నదాన సత్ర సముదాయాల కమిటీ చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జనసేన ఆవిర్భావం నుంచి రియాజ్ సుశిక్షితుడైన సైనికుడిలా పని చేస్తున్నట్లు చెప్పారు.షేక్ రియాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత ఆర్యవైశ్య అన్నదాన సత్ర సముదాయాల కమిటీ కమిటీ గౌరవ అధ్యక్షులు సిద్ధ నాగేశ్వరరావు, కనిగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు, కనిగిరి పట్టణ ఆర్యవైశ్య వాసవి క్లబ్ నాయకులు, కనమర్లపూడి హరి, మువ్వల నాగరాజు, గుర్రం రంగనాథ్, చలువాది సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇష్టంతో చదివి పాఠశాలకు,గ్రామానికి పేరు తెచ్చి ఉన్నతులు అవ్వాలని ప్రధానోపాధ్యా యు లు సుభాషిణి అన్నారు.కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ విద్యార్థి విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ నెలలో సంప్-1 పరీక్షలలో ప్రథమ ద్వితీయ స్థానం పొందిన ఆరు నుంచి పది తరగతుల విద్యార్థులకు ర్యాంక్ బ్యాడ్జీలను అందించారు. తరగతిలోని ప్రతి విద్యార్థి యొక్క మార్కులను, ర్యాంకును తెలి యజేశారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యా ర్థులను అభినందించారు. ఆహ్లాదకరమైన పోటీ కోసం ఇలా ర్యాంక్ బ్యాడ్జీలను అందించి నట్లు పరీక్షల నిర్వహణ అధికారి సైన్స్ ఉపా ధ్యా యులు ఏ. శ్రీనివాసరావు తెలిపారు. విద్యా ర్థు లు చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పిట్టు.మల్లికార్జున రెడ్డి , ఆదంబీ ,దత్, పి.డి వెం కటేష్ సుజాత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరు మార్చుకోవాలి: నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కుప్పం నుంచి ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఒంగోలుకు చేరుకున్న సందర్భంగా ఒంగోలులో మాలల ర్యాలీకి పోలీసులు మైక్ పర్మిషన్ ఇవ్వలేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు తుల్లిబిల్లి అశోక్ బాబు, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డుకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంది. ఈ యాత్ర నిర్వహకులైన మాల సంఘాల జె.ఎ.సి. చైర్మన్ కొప్పోలు ఏడుకొండలు, దళిత నాయకులు నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు ఎదురెగి ఒంగోలు పట్టణములోనికి స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి, మోడీ, చంద్రబాబు మనువాద కుట్రలను తిప్పికొట్టండి, అంబేద్కర్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ మాలలు నినాదాలు చేశారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మార్కా పురం నియోజకవర్గ ప్రజలకు హృద యపూర్వక శుభాకాంక్షలు తెలి పారు. భక్తులు తమ ఆకాంక్షలకు అనుగుణంగా చేసే ప్రయత్నాలను సఫలం చేసు కొనే ప్రయత్నంలో ఎదురయ్యే అడ్డం కులు తొలగించాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారని తెలిపారు. శాంతి సౌభాగ్యా లతో జీవితాన్ని గడపటానికి అవసర మైన శక్తిని ప్రజలకు కలిగించాలని తాను విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.




## రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా అమ్మాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని ఎరువుల దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ టీం వారు నాలుగు ఎరువుల దుకాణాలను అకస్మాతుగా తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల దుకాణాలను కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, మండల తాసిల్దార్ మండల వ్యవసాయ అధికారి, పోలీస్ శాఖ వారు జాయింట్‌గా వెళ్ళి ఎరువుల దుకాణాలను, తనిఖీ చేసి యజమానులకు పలు సూచనలు చేశారు. యూరియా, అధిక ధరలకు వికరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర ఎరువులు పొలం ఉన్న రైతులకు, పంటలు సాగు చేసిన రైతులకు, మండలం లోని ఉన్న రైతులకు మాత్రమే ఎరువులు అమ్మకాలు చేయాలనీ, అలాగే ఎరువుల మీద కృత్రిమ కొరత ఉన్నట్లు చేస్తే అట్టి దుకాణాల యజమానులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, అలాగే ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అమ్మకాలు చేయాలనీ తహసీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. అనుమతి పత్రాలు లేని కారణంగా 12.100మెట్రిక్ టన్నులు గల రూ.:4,22,000లు విలువ గల ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలురాజు వారి సిబ్బంది పాల్గొన్నారు.

